



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 1 సంచిక : 145 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : నరసరావుపేట శుక్రవారం 30 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :145 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : NARASARAO PETA FRI 30 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Narasarao Peta,Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




## ముగిసిన అజిత్ పవార్ అంత్యక్రియలు..

## హాజరైన అమిత్ షా, నితిన్ గడ్కరీ

- విమాన ప్రమాదంలో దుర్మరణం చెందిన అజిత్ పవార్
- బారామతిలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు
- పెద్ద ఎత్తున హాజరైన ఎన్సీపీ కార్యకర్తలు
- అజిత్ పవార్ అంత్యక్రియల్లో నారా లోకేశ్..

విమాన ప్రమాదంలో మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మృతి చెందిన సంగతి తెలిసిందే. బారామతిలోని విద్యా ప్రతిష్ఠాన్ మైదానంలో ఆయన అంత్యక్రియలు ముగిశాయి. ప్రభుత్వ లాంఛనాలతో ఆయన అంత్యక్రియలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ, మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్, డిప్యూటీ సీఎం ఏక్ నాథ్ షిండే తదితరులు హాజరయ్యారు. అంత్యక్రియలకు పెద్ద ఎత్తున ఎన్సీపీ కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు.

- మిగతా 2లో...





## మేమంతా ఒకే మాటపై ఉన్నాం

- ఖర్గే, రాహుల్ గాంధీతో భేటీ అనంతరం కీలక ప్రకటన చేసిన శశి థరూర్
- కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, రాహుల్ గాంధీతో శశి థరూర్ భేటీ
- పార్టీ నాయకత్వంతో అసంతృప్తిగా ఉన్నారన్న ఊహాగానాలకు తెర
- కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటానని స్పష్టీకరణ
- చర్చలు స్నేహపూర్వకంగా, ఫలప్రదంగా జరిగాయని థరూర్ ట్వీట్

- మిగతా 2లో...

## ఏపీలో హోంగార్డు ఆస్తులు రూ.20 కోట్లు...

## ఏసీబీ సోదాల్లో బట్టబయలు!



- విజయనగరం హోంగార్డు శ్రీనివాసరావుపై ఏసీబీ మెరుపుదాడులు
- సుమారు రూ. 20 కోట్ల విలువైన అక్రమాస్తులు గుర్తింపు
- గతంలో ఏసీబీలోనే 15 ఏళ్లు పనిచేసినట్లు వెల్లడి
- అవినీతి అధికారులకు సమాచారం లీక్ చేసి డబ్బు సంపాదించినట్లు ఆరోపణలు

విజయనగరం జిల్లాలో ఓ హోంగార్డు అక్రమాస్తుల వ్యవహారం తీవ్ర కలకలం రేపింది. జిల్లా పోలీస్ కార్యాలయంలో పనిచేస్తున్న నెట్టి శ్రీనివాసరావు అనే హోంగార్డు ఇళ్లు, ఇతర

- మిగతా 2లో...



## ఏపీలో 2 లేన్ల జాతీయ రహదారులను 4 లేన్లుగా మార్చండి

- ఏపీలో జాతీయ రహదారుల ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష
- రోడ్ నెట్‌వర్క్ విస్తరణ, రోడ్ డెన్సిటీ పెంపుపై కీలక చర్చ
- ప్రాజెక్టుల అమలులో ఏపీ బెంచ్‌మార్క్‌గా ఉండాలని దిశానిర్దేశం
- 2-లేన్ల రహదారులను 4-లేన్లుగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచన

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో రోడ్ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలోని తన క్యాంప్ కార్యాలయంలో జాతీయ రహదారుల ప్రాజెక్టులపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం 2 లేన్లుగా ఉన్న జాతీయ రహదారులను 4 లేన్లుగా విస్తరించేందుకు తక్షణమే ప్రణాళికలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో జాతీయ రహదారుల నెట్‌వర్క్ విస్తరణ, రాష్ట్ర రహదారుల అభివృద్ధి, రోడ్ డెన్సిటీ పెంపుదల వంటి కీలక అంశాలపై చర్చించారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎన్‌హెచ్ ప్రాజెక్టుల పురోగతిని, కొత్తగా చేపట్టాల్సిన రహదారుల నిర్మాణం గురించి అధికారులతో సమీక్షించారు. ప్రాజెక్టుల అమలులో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఒక బెంచ్‌మార్క్‌గా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. పనుల్లో నాణ్యత, వేగం పాటించాలని స్పష్టం చేశారు.

ఈ సమీక్షా సమావేశంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, జాతీయ రహదారుల సంస్థ ( కు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## పాకిస్థాన్‌కు వెళ్లొద్దు...

### తమ పౌరులకు అమెరికా అలర్ట్!

- పాకిస్థాన్‌కు వెళ్లాలనుకునే ప్రయాణికులకు అమెరికా ప్రభుత్వం హెచ్చరిక
- ఉగ్రవాదం, కిడ్నాపులు, నేరాల ముప్పు ఎక్కువగా ఉందంటూ లెవెల్ 3 అడ్వైజరీ
- బలూచిస్థాన్, ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సులకు వెళ్లొద్దని లెవెల్ 4 హెచ్చరిక జారీ

- మిగతా 2లో...

## జగన్‌కు అధికారం సూట్ కాలేదు

- 2027లో జగన్ పాదయాత్ర చేస్తుండడంపై షర్మిల స్పందన
- ఈ యాత్ర ప్రజల కోసం కాదు అధికారం కోసమేనన్న ఏపీ కాంగ్రెస్ చీఫ్
- జగన్‌లో స్వార్థం తగ్గి, ప్రజలకు సేవ చేసే గుణం పెరగాలని హితవు
- అప్పటివరకు దేవుడు కరుణించడని వ్యాఖ్యలు

- మిగతా 2లో...



## జగన్‌కు దమ్ముంటే 11వ తేదీన అసెంబ్లీకి 11మంది సభ్యులతో రావాలి

- తిరుమల లడ్డూ నెయ్యిలో కల్తీ జరిగిందన్న మంత్రి కొల్లు రవీంద్ర
- ఈ అంశంపై చర్చకు అసెంబ్లీకి రావాలని జగన్‌కు సవాల్
- నిబంధనలు సడలించి పాలు లేని నెయ్యిని కొనుగోలు చేశారని ఆరోపణ
- నెయ్యిలో జంతు కొవ్వు అవశేషాలు, రసాయనాలు ఉన్నాయని వెల్లడి

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి వాడే నెయ్యి విషయంలో గత వైసీపీ ప్రభుత్వం భారీ అక్రమాలకు పాల్పడిందని రాష్ట్ర ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు.

- మిగతా 2లో...





దేశంలోని అత్యంత ప్రమాదకరస్థితిలోని

## మూడు డ్యామ్‌లలో మేడిగడ్డ

- డ్యామ్‌ల భద్రతపై పార్లమెంటులో టీడీపీ ఎంపీల ప్రశ్న
- అత్యంత ప్రమాదకరస్థితిలో మేడిగడ్డ, లోయర్ ఖజురి, బొకారో డ్యామ్‌లు
- వెల్లడించిన కేంద్ర జల్‌శక్తి శాఖ

- మిగతా 2లో...

## మగవారి అందాల గురించి మాట్లాడే జగన్ మాపై విమర్శలు చేయడమా?



- ఆడవేషంలో ఉన్న మగ కళాకారుడితో డాన్స్ చేస్తే జైల్లో పెడతారా అని జగన్‌పై మంత్రి సుభాష్ ఫైర్
- చీకటి గది నుంచి బయటకొచ్చి వాస్తవాలు తెలుసుకోవాలని జగన్‌కు హితవు
- బడుగు వర్గాల నేతలను వాడు, వీడు అనడంపై తీవ్ర అభ్యంతరం
- వచ్చే ఏడాది సంక్రాంతి సంబరాలు మరింత ఘనంగా చేసి చూపిస్తామని సవాల్
- విజయసాయి రెడ్డి సలహా పాటిస్తే జగన్‌కే మంచిదని సూచన

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# సైన్య ఆధునీకరణలో కృష్ణారావుది చెరగని ముద్ర

జనరల్ కృష్ణారావు భారత ప్రసిద్ధ సైనిక అధికారులలో ఒకరు. ఆయ న దూరదృష్టి గలవారు. 1971లో పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో పాల్గొని అపూర్వ ధైర్యసాహసాలు ప్రదర్శించారు. బంగ్లాదేశ్ విముక్తి సమయంలో ఆయన చేసిన సేవలు అసమానాలు. 1980 దశక ప్రారం భంలో భారత సైన్యాన్ని ఆధునీక రించడం ప్రారంభించారు. ఒక తరం సైనికులను ప్రేరేపించారు. జనరల్ కె.వి. కృష్ణారావుగా ఖ్యాతి నందిన కొటికల పూడి వెంకట కృష్ణా రావు, జూలై 16 1923న విజయ వాడలో కె.ఎస్. నారాయణ రావు, లక్ష్మీరావు దంపతులకు జన్మిం చారు. ఆయన ఆగష్టు 9, 1942 న ఇండియన్ ఆర్మీలో చేరారు. 1947 లో విభజన వరకు, యువ అధికారి గా ఉన్నపుడే రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో నార్త్ వెస్ట్ ఫ్రాంటియర్, బెలూచిస్తాన్ లలో ఆయన పని చేశారు. దేశ విభజన సమయంలో తూర్పు, పశ్చిమ పంజాబ్‌లలో విధులు నిర్వర్తిం చారు. భారత సైనిక దళాల మాజీ ఛీఫ్ ఆయ్యాక, జమ్మూ కాశ్మీర్, నాగాలాండ్, మణీపూర్, త్రిపుర రాష్ట్రాలకు గవర్నరుగా పని చేసా రు. ఆయన జమ్మూ కాశ్మీరు గవర్న రుగా మొదటిసారి 1989 జూలై 11 నుండి 1990 జనవరి 19, రెండవ సారి 1993 మార్చి 13 నుండి 1998 మే 2 వరకు పనిచేసి చెరగని ముద్ర వేశారు. 1947 లో విభజన వరకు విస్తృతమైన పంజాబ్ అవాంతరాల సమయంలో, తూర్పు మరియు పశ్చిమ పంజాబ్ లలో పనిచేశారు. 1947 – 48లో జరిగిన భారత్-పాక్ యుద్ధంలో పాల్గొన్నారు. నేషనల్ డిఫెన్స్ అకాడమీ వ్యవస్థాపక శిక్షకు లలో కృష్ణారావు ఒకరు. 1949 -51 మధ్య ఆయన డిఫెన్స్ అకాడమీలో పని చేశారు. 1965 – 66లో లడఖ్ లో ఒక దళానికి, 1969 – 70లో జమ్మూ ప్రాంతంలో ఇన్‌ఫాంట్రీ విభాగానికి కమాండర్‌గా వ్యవహ రించారు. 1970 – 72 మధ్య నాగాలాండ్, మణిపూర్‌లలో తిరుగుబాట్ల అణచివేత దళాలకు నేతృత్వం వహించారు. 1971 యుద్ధంలో రావు అందించిన సహకారం, దేశం యొక్క ఐక్యత, సమగ్రతను కాపాడుకోవడం కోసం చేసిన కృషి ఎల్లప్పుడూ గుర్తుండి పోతుంది. ఆ కాలంలో, ఆయన విభాగం 1971లో భారత – పాకిస్తా న్ యుద్ధంలో కూడా పాల్గొంది. సిల్హెట్ ప్రాంతాన్ని స్వాధీనం చేసు కోవడంలో, ఈశాన్య బంగ్లాదేశ్ విముక్తికి కీలక పాత్ర పోషించారు. ఆ యుద్ధంలో కృష్ణారావు చూపిన ధైర్యం, సాహసోపేత నిర్ణయాలు, నాయకత్వ ప్రతిభను గుర్తించిన ప్రభుత్వం పరమ విశిష్ట సేవా పత కంతో సత్కరించింది. 1975 – 76 మధ్యకాలంలో, దేశ భవిష్యత్ రక్షణ కోసం పునర్వ్య వస్థీకరణ, ఆధునీకరణపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ ఛైర్మన్‌గా కూడా ఉన్నారు. ఆయన 1978-79 మధ్య ఆర్మీ ప్రధాన కార్యాలయంలో డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ గా పని చేశారు. తదనం తరం, పదోన్నతి పొందారు. 1979 – 81 మధ్య కాలంలో వెస్ట్రన్ కమాం డ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్- ఇన్ – చీఫ్ గా పని చేశారు. కృష్ణా రావు జూన్ 1, 1981 న ఆర్మీ స్టాఫ్ చీఫ్ గా నియమితులై, జూలై 1983 వరకు సమర్థ వంతంగా పని చేశారు. మార్చి 1982 నుండి జూలై 1983 వరకు సర్వీసులలో అత్యు న్నత నియామకం అయిన చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ కమిటీ ఛైర్మన్ కూడా అయ్యారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో బర్మా, బెలూచిస్తాన్ లలో పని చేశారు. దేశ విభజన సమయంలో తూర్పు, పశ్చిమ పంజాబ్‌ల్లో విధులు నిర్వర్తించారు. ఆయన ఆర్మీ ఛీఫ్ గా 1983 లో పదవీ విరమణ చేసారు. కృష్ణా రావు సేవలను గుర్తించిన కేంద్రం ఆర్మీ చీఫ్‌గా రిటైరైన అనంతరం ఆయనకు గవర్నర్‌గా అవకాశం కల్పించింది. 1984-89 మధ్య నాగాలాండ్, మణిపూర్, త్రిపుర గవర్నర్‌గా ఆయన పని చేశారు. మధ్యలో 1988లో కొంతకాలం పాటు మిజోరం గవర్నర్‌గా అదనపు బాధ్యతలను నిర్వర్తిం చారు. 1989 – 90 మధ్య, తర్వాత జమ్మూ కాశ్మీర్‌లో ప్రాక్సీ యుద్ధం గరిష్ట స్థాయికి చేరుకున్నప్పుడు, 1993 – 1998 మధ్య జమ్మూకశ్మీర్ గవర్నర్‌గా తిరిగి పని చేశారు. ఉగ్ర వాదం, తిరుగు బాట్లతో అట్టుడికిన కశ్మీర్‌లో తిరిగి శాంతి నెలకొనేం దుకు కృషి చేశారు. ఆయన జనవరి 30 2016 న న్యూఢిల్లీలో మరణించారు.

# జగన్‌కు అధికారం సూట్ కాలేదు

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తన సోదరుడు, వైసీపీ అధినేత జగన్ పై మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "జగన్‌కు అధికారం సూట్ కాలేదు" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అధికారం చేతిలో ఉన్నప్పుడు ఆయన అసలు నైజం బయటపడిందని, ఆయన తన స్వభావం మార్చుకోవాలని హితవు పలికారు. 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని 2027లో జగన్ చేపట్టనున్న పాదయాత్రపై ఆమె తీవ్రంగా స్పందించారు. విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం ఆమె మీడియాతో మాట్లాడారు."ఒక మనిషి నిజమైన నైజం తెలియాలంటే అతడికి అధికారం ఇచ్చి చూడాలని అబ్రహం లింకన్ అన్నారు. మనం జగన్‌కు అధికారం ఇచ్చి చూశాం. అతడి పనితీరు ఎలా ఉందో గమనించాం. జగన్‌కు అధికారం సూట్ కాలేదని అర్థమైంది" అని షర్మిల అన్నారు. జగన్‌లో స్వార్థం తగ్గి, ప్రజలకు సేవ చేసే గుణం పెరగాలని, అప్పటివరకు దేవుడు కరుణించడని, ప్రజలు కూడా ఆదరించరని ఆమె వ్యాఖ్యానించారు. 2027 జూలైలో చేపట్టే పాదయాత్ర గురించి ఇప్పుడే ఎందుకు ప్రకటించాలని షర్మిల ప్రశ్నించారు. "ఆ యాత్ర కేవలం అధికారం కోసమే తప్ప ప్రజల కోసం కాదు. మేం ఇప్పుడు ఉపాధి హామీ కూలీల కోసం యాత్ర చేస్తున్నాం. జగన్ ఎవరి కోసం, ఏ ప్రయోజనం కోసం యాత్ర చేస్తున్నారో చెప్పాలి" అని నిలదీశారు.

గత ఐదేళ్ల పాలనలో జగన్ ప్రజలకు చేసిందేమిటని షర్మిల ప్రశ్నించారు. "మద్యపాన నిషేధం హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక నకిలీ మద్యంతో ఏరులై పారించి వేల కోట్లు సంపాదించారు. వేల ఏళ్ల నాటి రుషికొండను బోడిగుండు చేశారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజల మధ్యకు ఎప్పుడైనా వచ్చారా? కనీసం సొంత పార్టీ నాయకులకైనా అపాయింట్‌మెంట్ ఇచ్చారా? కేవలం ఎన్నికలకు ముందు 'సిద్ధం' సభల పేరుతో హడావుడి చేశారు" అని తీవ్రంగా విమర్శించారు. వైఎస్సార్ ప్రారంభించిన జలయజ్ఞం ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదని, ఇచ్చిన హామీలను ఎందుకు పట్టించుకోలేదని ఆమె ప్రశ్నల వర్షం కురిపించారు. జగన్ మళ్లీ గెలవాలంటే ఆయన తన ప్రవర్తన, నైజం మార్చుకోవడమే ఏకైక మార్గమని షర్మిల స్పష్టం చేశారు.

# జగన్‌కు దమ్ముంటే 11వ తేదీన అసెంబ్లీకి 11మంది సభ్యులతో రావాలి

- మొదటి పేజి తరువాయి

కల్తీ నెయ్యి అంశంపై చర్చించేందుకు దమ్ము, ధైర్యం ఉంటే ఈ నెల 11న జరిగే అసెంబ్లీ సమావేశాలకు 11 మంది సభ్యులతో రావాలని వైసీపీ అధినేత జగన్ కు సవాల్ విసిరారు.

ఇవాళ అమరావతిలో మీడియాతో మాట్లాడిన కొల్లు రవీంద్ర, జగన్ ఐదేళ్ల పాలనలో శ్రీవారి ప్రసాదాన్ని కూడా కల్తీ చేసే అపవిత్ర కార్యానికి తెరలేపారని తీవ్రంగా విమర్శించారు. కేవలం దోపిడీ కోసమే తనకు అనుకూలమైన డెయిరీలకు లబ్ధి చేకూర్చేందుకు నిబంధనలు సడలించారని ఆరోపించారు. "4 లక్షల లీటర్ల ఆవుపాలు కావాలనే నిబంధనను ఎందుకు ఎత్తివేశారు? పాలే లేని డెయిరీలకు నెయ్యి ఆర్డర్లు ఇచ్చి, హవాలా రూపంలో ముడుపులు అందుకున్నారు" అని దుయ్యబట్టారు.రసాయనాలతో తయారు చేసిన ఈ నెయ్యిలో జంతు కొవ్వు అవశేషాలు కూడా ఉన్నట్లు ప్రాథమికంగా తెలిసిందని మంత్రి తెలిపారు. లడ్డూ కోసం వాడిన నకిలీ పదార్థాల్లో మోనో గ్లిజరైట్, మీటా క్యారటిన్, ఎసిడిక్ యాసిడ్, లాక్టిక్ యాసిడ్ వంటి రసాయనాలు వెలుగు చూశాయని వివరించారు. మోనో గ్లిజరైట్‌లో జంతు లేదా వెజిటేబుల్ కొవ్వు ఉండే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారని పేర్కొన్నారు. "జగనే ఒక కల్తీ. కల్తీ నాయకులతో గత ఐదేళ్లు కల్తీ ప్రభుత్వాన్ని నడిపారు. దైవంపై నమ్మకం లేకపోవడం వల్లే తిరుమలపై ఇలాంటి అపవిత్ర కుట్రలకు పాల్పడ్డారు. దేవుడితో ఆటలాడిన జగన్ అందుకు తగ్గ ఫలితం అనుభవించి తీరుతారు" అని కొల్లు రవీంద్ర హెచ్చరించారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి నివేదిక వచ్చాక మరిన్ని వాస్తవాలు బయటకు వస్తాయని ఆయన స్పష్టం చేశారు.

# దేశంలోని అత్యంత ప్రమాదకరస్థితిలోని మూడు డ్యామ్‌లలో మేడిగడ్డ

తెలంగాణ రాష్ట్రంలోని మేడిగడ్డ డ్యామ్ అత్యంత ప్రమాదకరస్థితిలో ఉందని కేంద్ర జల్‌శక్తి శాఖ వెల్లడించింది. డ్యామ్‌ల భద్రతపై టీడీపీ ఎంపీలు లక్ష్మీనారాయణ, శబరి పార్లమెంటులో అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. ఈ క్రమంలో మేడిగడ్డతో పాటు దేశంలోని వివిధ ప్రాజెక్టులపై కీలక సమాధానం ఇచ్చింది. దేశంలో 50 ఏళ్లకు పైబడిన డ్యామ్‌లు 1,681 ఉన్నాయని జల్‌శక్తి శాఖ తెలిపింది. గత సంవత్సరం వర్షాకాలం కంటే ముందు 6,524 డ్యామ్‌లు తనిఖీ చేశామని కేంద్రం వెల్లడించింది. వర్షాకాలం అనంతరం మరో 6,553 డ్యామ్‌లు తనిఖీ చేసినట్లు తెలిపింది. ఈ తనిఖీలలో మూడు డ్యామ్‌లు అత్యంత ప్రమాదకరంగా ఉన్నట్లు వెల్లడైందని పేర్కొంది. వాటిలో తెలంగాణలోని మేడిగడ్డ, ఉత్తరప్రదేశ్‌లోని లోయర్ ఖజురి, ఝార్ఖండ్‌లోని బొకారో డ్యామ్‌లు ఉన్నట్లు వెల్లడించింది. మేడిగడ్డ డ్యామ్‌కు సంబంధించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించినట్లు జల్‌శక్తి శాఖ తెలిపింది.

# మేమంతా ఒకే మాటపై ఉన్నాం

సీనియర్ కాంగ్రెస్ నేత, తిరువనంతపురం ఎంపీ శశి థరూర్.. పార్టీ నాయకత్వంతో తనకున్న విభేదాలపై వస్తున్న ఊహాగానాలకు తెరదించారు. గురువారం నాడు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో సమావేశమైన అనంతరం, తామంతా ఒకే మాటపై ఉన్నామని స్పష్టం చేశారు. ఈ భేటీతో పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాల చర్చకు ముగింపు పలికే ప్రయత్నం చేశారు. పార్లమెంట్ భవనంలోని ఖర్గే ఛాంబర్‌లో దాదాపు రెండు గంటల పాటు ఈ సమావేశం జరిగింది. ఉదయం 11:15 గంటలకు ప్రారంభమైన ఈ భేటీలో మొదట కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కూడా పాల్గొన్నారు. అయితే, చర్చలు ప్రారంభమైన కొద్దిసేపటికే ఆయన బయటకు వెళ్లిపోవడంతో ఖర్గే, రాహుల్, థరూర్ మధ్య ప్రైవేట్‌గా సంభాషణ కొనసాగింది. మధ్యాహ్నం 1:15 గంటలకు సమావేశం నుంచి బయటకు వచ్చిన థరూర్ ప్రశాంతంగా కనిపించారు. మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, "మా మధ్య సమావేశం జరిగింది. చెప్పాలనుకున్నవన్నీ చెప్పాం. ఇప్పుడు మేమంతా ఒకే మాటపై ఉన్నాం" అని అన్నారు. అనంతరం సోషల్ మీడియాలో స్పందించిన ఆయన, ఈ చర్చలు స్నేహపూర్వకంగా, ఫలప్రదంగా జరిగాయని పేర్కొన్నారు. భారత ప్రజలకు సేవ చేసే క్రమంలో పార్టీ ముందుకు సాగుతున్నప్పుడు నాయకత్వం అంతా ఒకే తాటిపై ఉందని స్పష్టం చేశారు. పార్టీ పనితీరుపై థరూర్ అసంతృప్తితో ఉన్నారంటూ ఇటీవల వెలువడిన వార్తల నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. రాబోయే కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొంటారా అని మీడియా ప్రశ్నించగా, థరూర్ సానుకూలంగా స్పందించారు. తన నియోజకవర్గ ప్రజలకు, రాష్ట్రంలో పార్టీకి కట్టుబడి ఉన్నానని పునరుద్ఘాటించారు. భేటీ తర్వాత, సోషల్ మీడియా పోస్ట్ ద్వారా థరూర్ రెండుసార్లు ఐక్యత సందేశాన్ని వినిపించడంతో.. పార్టీలో నెలకొన్న ఊహాగానాలకు ప్రస్తుతానికి తెరపడినట్లేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

# పాకిస్థాన్‌కు వెళ్లొద్దు...

పాకిస్థాన్‌లో నెలకొన్న భద్రతా పరిస్థితుల దృష్ట్యా, ఆ దేశానికి ప్రయాణాలు పెట్టుకోవద్దని అమెరికా తమ పౌరులకు తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ఉగ్రవాదం, నేరాలు, అంతర్యుద్ధం, కిడ్నాపుల వంటి ప్రమాదాలు పొంచి ఉన్నందున పాకిస్థాన్ ప్రయాణ ప్రణాళికలను పునఃసమీక్షించుకోవాలని అమెరికా విదేశాంగ శాఖ సూచించింది. ఈ మేరకు గురువారం కొత్త ట్రావెల్ అడ్వైజరీని విడుదల చేసింది. పాకిస్థాన్‌కు 'లెవెల్ 3' కేటగిరీ హెచ్చరిక జారీ చేసినట్లు వెల్లడించింది. లెవెల్ 3 అంటే అధిక ప్రమాదం ఉన్న ప్రాంతమని, ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండానే ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందని అర్థం.ప్రధాన రవాణా కేంద్రాలు, మార్కెట్లు, హోటళ్లు, షాపింగ్ మాల్స్, సైనిక స్థావరాలు, విమానాశ్రయాలు, రైళ్లు, పాఠశాలలు, ఆసుపత్రులు, ప్రార్థనా స్థలాలు, పర్యాటక ప్రాంతాలు, ప్రభుత్వ భవనాలే లక్ష్యంగా దాడులు జరగవచ్చని అమెరికా విదేశాంగ శాఖ తన అడ్వైజరీలో వివరించింది. ముఖ్యంగా బలూచిస్థాన్ ప్రావిన్స్, ఖైబర్ పఖ్తుంఖ్వా (కేపీ) ప్రావిన్స్, గతంలో కేంద్ర పాలిత గిరిజన ప్రాంతాలుగా (ఫీటూటా) ఉన్న ప్రదేశాలకు 'లెవెల్ 4' హెచ్చరిక జారీ చేసింది. ఈ ప్రాంతాలకు ఎలాంటి పరిస్థితుల్లోనూ వెళ్లవద్దని స్పష్టం చేసింది. ఈ ప్రాంతాల్లో ప్రభుత్వ అధికారులు, సాధారణ పౌరులే లక్ష్యంగా హత్యాయత్నాలు, కిడ్నాపులు సర్వసాధారణమని పేర్కొంది. పాకిస్థాన్ మూలాలున్న అమెరికన్ పౌరులకు కూడా ఈ హెచ్చరిక వర్తిస్తుందని స్పష్టం చేసింది.బలూచిస్థాన్, ఖైబర్ పఖ్తుంఖ్వాలలో ఉగ్రవాదులు తరచూ దాడులకు పాల్పడుతున్నారని, కరాచీ, ఇస్లామాబాద్ వంటి ప్రధాన నగరాల్లోనూ దాడులు జరిగిన సందర్భాలు ఉన్నాయని అడ్వైజరీలో పేర్కొన్నారు. పాకిస్థాన్‌లో అనుమతి లేకుండా నిరసనలు చేయడం చట్టవిరుద్ధమని, నిరసనలకు సమీపంలో ఉన్నా భద్రతా దళాల నిఘాకు

గురయ్యే ప్రమాదం ఉందని అమెరికా హెచ్చరించింది. గతంలో నిరసనల్లో పాల్గొన్న అమెరికన్ పౌరులను నిర్బంధించినట్లు గుర్తు చేసింది. అంతేకాకుండా, పాకిస్థాన్ ప్రభుత్వం, సైన్యం లేదా అధికారులను విమర్శిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా నిర్బంధించే అవకాశం ఉందని తెలిపింది.

ఇదిలా ఉండగా, జనవరి 21 నుంచి 75 దేశాలకు చెందిన వలస వీసాల ప్రాసెసింగ్‌ను ట్రంప్ ప్రభుత్వం తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ జాబితాలో పాకిస్థాన్, బంగ్లాదేశ్ కూడా ఉన్నాయి. అమెరికా వీసా ఆంక్షలపై స్పందించిన పాకిస్థాన్ విదేశాంగ కార్యాలయం, ఈ నిలిపివేత తాత్కాలికమేనని ఆశిస్తున్నట్లు, త్వరలోనే సాధారణ ప్రాసెసింగ్ తిరిగి ప్రారంభమవుతుందని భావిస్తున్నట్లు పేర్కొంది.

# మగవారి అందాల గురించి మాట్లాడే జగన్ మాపై విమర్శలు చేయడమా?

ఏపీ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వైసీపీ అధినేత జగన్ పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఒక కళాకారుడితో కలిసి తాను డాన్స్ చేస్తే జైల్లో వేస్తానని జగన్ వ్యాఖ్యానించడం దుర్మార్గమని, అసలు ఆయనకు ఆడ, మగ తేడా కూడా తెలియకపోవడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. మగవారి అందాల గురించి మాట్లాడే జగన్, మంత్రులపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని ఎత్తిపొడిచారు. అమరావతిలో మీడియాతో మాట్లాడిన సుభాష్, జగన్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. శాంతి స్వరూప్ అనే కళాకారుడు ఆడవేషం ధరించిన పురుషుడనే కనీస విషయం కూడా జగన్‌కు తెలియకపోవడం విచారకరమన్నారు. ఈ విషయంపై కనీసం వారి పార్టీలోని మాజీ మంత్రి రోజాను అడిగినా తెలిసిపోయేదని చురక అంటించారు. ఇంట్లో సెట్టింగులు వేసుకునే జగన్‌కు తమ జిల్లాలో జరిగే సంక్రాంతి సంబరాల సంస్కృతి ఎలా తెలుస్తుందని ప్రశ్నించారు. పోలీసుల బట్టలిప్పి చూస్తానంటూ జగన్ చేసే విచిత్ర వ్యాఖ్యల అర్థం ఆయనకే తెలియాలని అన్నారు.బడుగు, బలహీన వర్గాల నాయకులను 'వాడు', 'వీడు' అంటూ జగన్ అవమానించడం సరికాదన్నారు. తమ నాయకుడు సంస్కారం నేర్పారు కాబట్టే తాము జగన్‌ను వ్యక్తిగతంగా దూషించడం లేదని స్పష్టం చేశారు. సంక్రాంతికి, గణతంత్ర దినోత్సవానికి కనీసం జెండా ఎగరేయడానికి కూడా బయటకు రాని జగన్, వేడుకలను విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. వచ్చే ఏడాది కూడా తమ సంస్కృతిని చాటేలా ఘనంగా సంక్రాంతి వేడుకలు నిర్వహిస్తామని సవాల్ విసిరారు.జగన్ తన కోటలో ఉండే చీకటి గది నుంచి బయటకు వచ్చి, వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని మంత్రి సుభాష్ హితవు పలికారు. కోటరీని మార్చుకోమని విజయసాయి రెడ్డి ఇస్తున్న సలహాను పాటిస్తే జగన్‌కే మంచిదని సూచించారు.

# ముగిసిన అజిత్ పవార్ అంత్యక్రియలు.. హాజరైన అమిత్ షా, నితిన్ గడ్కరీ

- మొదటి పేజి తరువాయి

నిన్న ఉదయం విమాన ప్రమాదం జరిగింది. రన్ వే పైకి దిగేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో విమానం కుప్పకూలింది. ఈ ప్రమాదంలో అజిత్ పవార్ తో పాటు మరో నలుగురు దుర్మరణం చెందారు. జిల్లా పరిషత్ ఎన్నికల ప్రచారం నిమిత్తం బారామతికి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది.

# ఏపీలో హోంగార్డు ఆస్తులు రూ.20 కోట్లు...

- మొదటి పేజి తరువాయి

ఆస్తులపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు గురువారం ఉదయం మెరుపుదాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో అతడు ఆదాయానికి మించి సుమారు రూ. 20 కోట్ల విలువైన అక్రమాస్తులు ఉన్నట్లు గుర్తించారు.

శ్రీనివాసరావు గతంలో సుమారు 15 ఏళ్ల పాటు ఏసీబీ విభాగంలోనే హోంగార్డుగా పనిచేయడం గమనార్హం. ఆ సమయంలో ఏసీబీ చేపట్టే దాడుల రహస్య సమాచారాన్ని ముందుగానే తెలుసుకుని, అవినీతి అధికారులకు చేరవేసేవారని, అందుకు ప్రతిఫలంగా భారీ మొత్తంలో ముడుపులు తీసుకున్నారని తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. ఈ కారణంతోనే గతంలో అతడిని ఏసీబీ నుంచి జిల్లా పోలీస్ కార్యాలయానికి బదిలీ చేశారు. అయినప్పటికీ, పాత పరిచయాలతో తన అక్రమ కార్యకలాపాలను కొనసాగించినట్లు తెలుస్తోంది.విజయనగరం, విశాఖపట్నం, గుర్ల మండలంలోని శ్రీనివాసరావు ఇళ్లు, కార్యాలయాలతో పాటు అతడి బంధువులు, స్నేహితుల ఇళ్లపైనా ఏసీబీ అధికారులు ఏకకాలంలో సోదాలు చేపట్టారు. ఈ తనిఖీల్లో పలు విలాసవంతమైన భవనాలు, భూముల పత్రాలతో పాటు నగదును స్వాధీనం చేసుకున్నారు. వీటి మార్కెట్ విలువ దాదాపు రూ. 20 కోట్లు ఉంటుందని అంచనా వేశారు.ఈ ఘటనపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ అవినీతి వ్యవహారంలో ఇంకెవరైనా ఉన్నారా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు.

# జగన్‌కు కౌంటర్ ఇచ్చిన లేడీ గెటప్ శాంతిస్వరూప్...

రాష్ట్ర కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్ మహిళతో అశ్లీల నృత్యాలు చేశారంటూ వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై జబర్దస్త్ కళాకారుడు, 'లేడీ గెటప్' శాంతి స్వరూప్ తీవ్రంగా స్పందించారు. మంత్రి సుభాష్‌తో డ్యాన్స్ చేసింది తానే అని, తానేమీ మహిళను కాదని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఒక వీడియో విడుదల చేస్తూ, "లేడీకి, లేడీ గెటప్‌కి తేడా తెలియకుండా నువ్వెలా సీఎం అయ్యావు అంటూ మిమ్మల్ని సోషల్ మీడియా కామెంట్స్‌లో అడుగుతున్నారు. జగన్ గారూ, మీరంటే నాకు అభిమానం. మీ నేతలకు నేను తెలుసు కదా! మాట్లాడేటప్పుడు మీకు తెలియకపోతే కనీసం మీ వాళ్లనైనా అడిగి తెలుసుకోండి. అక్కడ మంత్రి వాసంశెట్టి సుభాష్‌తో డ్యాన్స్ చేసింది నేనే... అమ్మాయి కాదు" అని పేర్కొన్నారు జనవరి 15న సంక్రాంతి సంబరాల్లో భాగంగా హైపర్ ఆది టీమ్‌ను మంత్రి సుభాష్ పిలిచారని, అందులో భాగంగానే తాము ప్రదర్శన ఇచ్చామని వివరించారు. కళాకారుల కోరిక మేరకే మంత్రి వేదికపైకి వచ్చి రెండు స్టెప్పులు వేశారని, ఆయన తన వద్దకు వచ్చి డ్యాన్స్ చేయలేదని, తానే ఆయన వద్దకు వెళ్లి డ్యాన్స్ చేశానని తెలిపారు. అది రికార్డింగ్ డ్యాన్స్ కాదని, వేలమంది ప్రేక్షకుల సమక్షంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమం అని శాంతి స్వరూప్ అన్నారు. "ప్రజలను ఎంటర్‌టైన్ చేయడానికి మంత్రి రెండు స్టెప్పులు వేస్తే, మీరు ఆయన్నీ, మమ్మల్నీ ఇబ్బంది పెడుతున్నారు. మీరు మాట్లాడిన వీడియో చూసి చాలా బాధ కలిగింది. ఒకటికి రెండుసార్లు ఆలోచించి మాట్లాడితే బాగుండేది" అని హితవు పలికారు.ఈ వివాదానికి ముందు, తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయంలో భీమవరం నియోజకవర్గ నేతలతో వైఎస్ జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సంక్రాంతి సంబరాలను ఉద్దేశించి మాట్లాడుతూ, కూటమి పాలనలో "ఆటవిక రాజ్యం" నడుస్తోందని, "అసలు మనం నాగరిక ప్రపంచంలో ఉన్నామా?" అనిపిస్తోందని విమర్శించారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తాను:

పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 29: రెడ్ క్రాస్ అభివృద్ధికి, సేవ విస్తరించడానికి కృషి చేస్తానని కర్లపాలెం మండలతహసీల్దార్ కె .శ్రీదేవి అన్నారు. బుధవారం నూతనంగా తాసిల్దార్ బాధ్యతలు చేపట్టిన ఆమెను కర్లపాలెం రెడ్ క్రాస్ యూనిట్ మర్యాదపూర్వకంగా కలిసి పూల గుచ్ఛమిచ్చే రెడ్ క్రాస్ కి చేయూతనివ్వాలని అన్నారు, మండలాన్ని అభివృద్ధి పదములో నడిపించాలని విజ్ఞప్తి చేశారుఈ సందర్భంగా కర్లపాలెం రెడ్ క్రాస్ చైర్మన్ ఇనకొల్లు పోలీసు రావు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి రెడ్ క్రాస్ చేయూత ఇస్తుందని, జీవితకాల సభ్యత్వం 11 00 మాత్రమే ఆసక్తి కలిగిన వాళ్లు సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ మందపాటి పరమానంద కుమార్, కోశాధికారి బుర్ల రాజేష్, అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షులు మరియు రెడ్ క్రాస్ సభ్యులు పేరలి ధనుంజయ రావు. తదితరులు పాల్గొన్నారు




# పెన్ పవర్

## సెంట్రల్ ఆంధ్ర

కృష్ణా జిల్లా । ఎన్.టి.ఆర్. జిల్లా । గుంటూరు జిల్లా । పల్నాడు జిల్లా । బాపట్ల జిల్లా


# నరసరావుపేటలో తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా కమిటీ ప్రమాణస్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహణ







నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి

జనవరి 29: పల్నాడు జిల్లా రాజకీయ వేదికగా నరసరావుపేట టీడీపీ జిల్లా కమిటీ ప్రమాణస్వీకారం విజయవంతంనరసరావుపేట నియోజకవర్గ కేంద్రంగా ఉన్న నరసరావుపేట పట్టణంలోని ఎస్ఎస్ఎన్ కళాశాల మైదానం గురువారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కిటకిటలాడింది. పార్టీ నూతన పల్నాడు జిల్లా అధ్యక్షుడు షేక్ జానీ సైదా మరియు పల్నాడు జిల్లా కమిటీ సభ్యుల ప్రమాణస్వీకార మహోత్సవం ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్ శాసనసభ చీఫ్ జి.వి. ఆంజనేయులు ఈ కార్యక్రమంలో పాల్గొని, నూతన కమిటీ జిల్లా స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల మధ్య బలమైన అనుసంధానం ఏర్పరచుకోవడమే నూతన కమిటీ ప్రధాన లక్ష్యంగా ఉండాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో షేక్ జానీ సైదాతో పాటు మరో 40 మంది పల్నాడు జిల్లా కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యుడు డాక్టర్ చదలవడా అరవిందబాబు, గ్రంథాలయ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, సత్తెనపల్లి శాసనసభ్యుడు కన్నా లక్ష్మీనారాయణ, చిలకలూరిపేట శాసనసభ్యుడు పట్టిపాటి పుల్లారావు, గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొని నూతన జిల్లా కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమం అనంతరం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొనగా, నూతన నాయకత్వంలో తెలుగుదేశం పార్టీని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాలని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమనికి పల్నాడు జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# "తిరుమల లడ్డు ప్రసాదం కల్తీ నెయ్యి విషయమై దేవాలయ శుద్ధి

భట్టిప్రోలు, పెన్ పవర్ జనవరి, 29:



తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం కల్తీ నెయ్యి విషయమై దర్యాప్తు సంస్థలు నిజాలు తేట తెల్లం చేసిన సందర్భంగా అపచారానికి దేవాలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం కమిటీ అధ్యక్షులు సాయి బాబా తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ శుక్రవారం మధ్యాహ్నం గం. 3-00 లకు"హిందూ ధర్మ పరిరక్షణ సమితి "ఆధ్వర్యంలో దేవాలయ శుద్ధి కార్యక్రమం జరుగుతుందన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామికి జరిగిన అపచారమును మన్నించమంటూ గోవింద నామాలతో శాంతి ప్రదర్శన చేస్తూ, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానము నందు గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పూజా కార్యక్రమములు నిర్వహించి,తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి లడ్డూ ప్రసాదంలో జరిగిన అపచారాన్ని మన్నించమంటూ స్వామివారిని ప్రార్థిస్తూ జరిగే శాంతి ర్యాలీలో భక్త మహాశయులందరూ మరియు ఆధ్యాత్మిక చింతనాపరులు అందరూ పాల్గొనవని ఆయన కోరారు. శుక్రవారం మధ్యాహ్నం గం. 3-00 లకు భట్టిప్రోలు అమ్మవారి చెట్టు వద్ద అందరూ కలిసి అక్కడ నుండి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం వద్ద వరకు గోవింద నామాలతో శాంతి ప్రదర్శన జరుగును. అనంతరం దేవాలయం నందు గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పూజాది కార్యక్రమాలు నిర్వహించి జరిగిన అపచారం గురించి, జరిగిన అవినీతి గురించి,భక్తుల మనోభావాలను దెబ్బతీస్తూ కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడిన విషయాలను భక్త మహాశయులకు తెలియజేయుట జరుగుతుందని సాయిబాబా పేర్కొన్నారు.

# నరసరావుపేట అభివృద్ధికి ప్రత్యేక కృషి

### -ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు

### -నరసరావుపేటలో పారిశుద్ధ్య పనుల పరిశీలన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు

నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి

జనవరి 29: నరసరావుపేట పట్టణాభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు తెలిపారు నరసరావుపేట పట్టణంలో కొనసాగుతున్న సైడ్ డ్రెయిన్ల నిర్మాణం, పారిశుద్ధ్య పనులను నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు గురువారం ఉదయం ప్రత్యక్షంగా పరిశీలించారు. పనుల నాణ్యతపై అధికారులను అడిగి తెలుసుకుని, వేగవంతంగా పూర్తి చేయాలని సూచనలు చేశారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని, వరద నీరు నిల్వ ఉండకుండా సమర్థవంతమైన డ్రెయినేజ్ వ్యవస్థ అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే పట్టణంలో పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసినట్లు అయన తెలిపారు. పట్టణంలోని ప్రతి కాలనీలో పారిశుద్ధ్య సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని, ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. పనుల్లో ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవి కుమార్, గుత్తా అంకమ్మ చౌదరి, క్రాంతి, లావు రవి, ఇంజినీరింగ్ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# నరసరావుపేటలో లూయి బ్రెయిలి 217వ జయంతి వేడుకలు

### అందుల జీవితాల్లో వెలుగులు నింపిన లూయి బ్రెయిలీ -నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు





నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి

జనవరి 29: అందుల జీవితాల్లో లూయీ బ్రెయిలీ వెలుగులు నింపారని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు తెలిపారు. నరసరావుపేట పట్టణంలోని లూయి బ్రెయిలి అంధుల పాఠశాలలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం, లూయి బ్రెయిలి 217వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట కోటేశ్వరరావు హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ, దృష్టి లోపం ఉన్నప్పటికీ విద్య ద్వారా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని లూయి బ్రెయిలి జీవితం మనకు ఆదర్శమని ఆయన తెలిపారు. విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, విద్యా సహాయ కార్యక్రమాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని విద్యార్థులకు, తల్లిదండ్రులకు సూచించారు. నరసరావుపేట పట్టణంలోని లూయి బ్రెయిలీ అందుల పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు హామీ ఇచ్చారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట కోటేశ్వరరావు మాట్లాడుతూ, బ్రెయిలి లిపి ద్వారా అంధులకు జ్ఞాన ద్వారాలు తెరుచుకున్నాయని, ప్రభుత్వం గ్రంథాలయాల ద్వారా కూడా ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకు చదువు అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు


01

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

క్లాసిఫైడ్ యాడ్స్

కేవలం

యాడ్ 100/-కే

' ఐదు రోజులకు '

'4 సెం.మీ 4 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి '

93948 55244

షరతులు వర్తిస్తాయి

# చుక్కపాలు లేకుండా 60 లక్షల కిలోల కల్తీనెయ్యి ఎక్కడ నుంచి వచ్చింది? : మాజీమంత్రి ప్రత్తిపాటి

**కల్తీ నెయ్యి కేసు విచారణ పూర్తికాకముందే జగన్ ముఠా తొందరపాటుతో ముందరి కాళ్లకు బంధాలు వేసుకుంటోంది : ప్రత్తిపాటి**

**తమ నాయకుడు తిరుమల కేంద్రంగా సాగించిన పాపాలు ప్రజలకు బహిర్గతం చేస్తోందన్న భయం.. దురాలోచనతోనే వైసీపీనేతలు సిట్ విచారణకు వక్రభాష్యాలు చెబుతున్నారు: ప్రతిపాటి**

**కమీషన్లు ముట్టచెప్పే అనర్హులకు టెండర్లు కట్టబెట్టడం, కల్తీనెయ్యితో లడ్డూల తయారీలో జగన్, నాటి టీటీడీ పాలకమండలి పాత్ర సుస్పష్టం : ప్రత్తిపాటి**

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 29 : చిలకలూరిపేట : చుక్కపాలు లేకుండా, దాదాపు 60 లక్షల కిలోల కల్తీనెయ్యి తయారీ, దానితో 20 కోట్లకు పైగా శ్రీవారి లడ్డూలు తయారుచేసి ఘోరమైన పాపానికి ఒడిగట్టింది చాలక..వైసీపీనేతలు ఇంకా నెయ్యి కల్తీ జరగలేదు.. జంతువుల కొవ్వు లేదని వాదించడం వారి అజ్ఞానానికి, దిగజారుడుతనానికి నిదర్శనం. సుప్రీంకోర్టు నియమించిన సిట్ విచారణలోని అంశాలపై వైసీపీనేతల వక్రభాష్యాలు వారికే చేటు చేస్తాయి. తమ నాయకుడి పాపాలు ప్రజలముందు ఉంచుతుందన్న దురుద్దేశం, దుగ్ధతోనే వైసీపీనేతలు సిట్ దర్యాప్తుకు వక్ర భాష్యాలు చెబుతున్నారు. సిట్ విచారణ పూర్తికాకముందే జగన్ ముఠా తొందరపాటు చర్యలతో ముందరి కాళ్లకు బంధాలు వేసుకుంటోంది. పాలసేకరణ సామర్థ్యం లేని సంస్థలు 60 లక్షల కిలోల నెయ్యిని ఎలా సరఫరా చేశాయో వైసీపీనేతలు చెప్పాలి. నచ్చిన వారికి నెయ్యి సరఫరా కాంట్రాక్టులు కట్టబెట్టేందుకు ఎన్నోఏళ్ల నుంచి ఉన్న కఠినమైన టెండర్ నిబంధనలు వైసీపీప్రభుత్వం మార్చింది నిజం కాదా? కమీషన్లు ముట్టచెప్పే అనర్హులకు టెండర్లు కట్టబెట్టింది వాస్తవం కాదా? స్వామి వారి ప్రసాదాల్లో వినియోగించిన నెయ్యిలో జంతు కొవ్వు ఉందని ఎన్.డీ.డీ. బీ ఇచ్చిన నివేదికను సిట్ ధృవీకరించలేదా?

పవిత్ర క్షేత్రంలో జరిగిన అపవిత్ర కార్యాల్లో జగన్..



నాటి టీటీడీ పాలకమండలి పాత్ర సుస్పష్టం

కల్తీనెయ్యితో లడ్డూలు తయారు చేయించి, హిందువుల మనోభావాలతో ఆటలాడి. తనలోని మత విద్వేషాన్ని జగన్ సంతృప్తి పరుచుకున్నాడనేది పచ్చి నిజం. తిరుమల ప్రసాదాల్లో కల్తీ నెయ్యి వాడకం సహా, తన హాయాంలో పవిత్ర క్షేత్రంలో జరిగిన ప్రతిపాపంలో జగన్.. ఆనాటి టీటీడీ పాలకమండలి పాత్ర సుస్పష్టం. కెమికల్స్ తో కల్తీనెయ్యి తయారీ.. ఆ బాగోతం తాలూకా నిజాలు బయటకు రాకుండా సంబంధిత సాక్ష్యాలు రూపుమాపడం.. టీటీడీకి నష్టం చేకూర్చేలా ఇతర చర్యలకు పాల్పడిన వ్యవహారాలన్నింటికీ మూలకారకుడు జగనే. కల్తీ నెయ్యితో లడ్డూల తయారీ.. భక్తులకు అందించే అన్నప్రసాదంలో నాసిరకం పదార్థాల వినియోగం....పరకామణి భద్రత తగ్గించి భక్తుల సొమ్ముకు ఎసరు పెట్టడం.. అన్యమతస్తుల్ని ప్రోత్సహించి టీటీడీ ప్రతిష్టను పలుచన చేయడం వంటి ప్రతి చర్య వెనుకా జగన్ హస్తం ఉంది. ఆయనకు తెలియకుండా ఇంతటి దారుణాలకు ఒడిగట్టే ధైర్యం నాటి ప్రభుత్వ పెద్దలకు, టీటీడీ పాలకమండలికి ఉండదు.

**వైసీపీనేతలు గుడిమెట్ల డ్రామాలు ఆపకుంటే ప్రజలు వారిని శాశ్వతంగా ఆ మెట్లకే పరిమితం చేస్తారు**

కల్తీనెయ్యిలో జంతుకొవ్వులేదని వైసీపీనేతలు అప్పుడే ఎలా చెబుతారు? తమ వాదనను బలపరిచే ఆధారాలుంటే వారు వాటిని సిట్ కు, న్యాయస్థానాలకు అందచేయకుండా.. అనుకూల మీడియాలో దుష్ప్రచారం చేయించడంలోని ఉద్దేశం ఏమిటి? వైసీపీ నేతలు గుడులు.. గుడిమెట్ల శుభ్రత డ్రామాలు ఆపకుంటే ప్రజలు వారిని శాశ్వతంగా ఆ మెట్లకే పరిమితం చేస్తారు. తిరుమల పవిత్రత, విశిష్టతను జగన్ మంటగలిపాడన్నది జగమెరిగిన సత్యం. తిరుమల స్వయంప్రతిపత్తి, ప్రాశస్త్యం తగ్గించి, తన పరపతి, ప్రతిష్ట పెంచుకునేలా వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లు కలియుగ దైవమైన వేంకటేశ్వరస్వామితో ఆటలాడినందునే 2024 ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించుకుంది. స్వామి హెచ్చరికను బేఖాతరు చేస్తూ, ఇప్పటికీ తప్పు తెలుసుకోకుండా ప్రవరిస్తే.. వచ్చే ఎన్నికల నాటికి వైసీపీ తెరమరుగు కావడం ఖాయం." అని మాజీమంత్రి ప్రత్తిపాటి గురువారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు



# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేసిన ప్రత్తిపాటి

**మైనారిటీ విద్యార్థినీ విద్యార్థులకు ఖురాన్, ఉర్దూ పాఠ్యపుస్తకాలు అందజేసి,**

**ముస్లిం మైనారిటీ సెల్ వారి సేవా కార్యక్రమాల్ని ప్రశంసించిన ప్రత్తిపాటి.**

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 29 : చిలకలూరిపేట : పేద విద్యార్థుల విద్యాభ్యాసం కోసం దాతలు, స్వచ్ఛందసంస్థలు తమవంతు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.పట్టణంలోని పురుషోత్తమపట్నం ప్రాథమిక, ఉర్దూ పాఠశాలల విద్యార్థులకు గురువారం ఆయన పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, ఉర్దూ పుస్తకాలు, ఖురాన్ ప్రతులు అందచేశారు. ముస్లిం మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, విద్యార్థులకు పుస్తకాలు అందించిన అనంతరం ప్రత్తిపాటి మాట్లాడారు. ముస్లిం విద్యార్థులతో పాటు..అన్నివర్గాల పిల్లల చదువులకు అవసరమైన సహాయం అందించడంలో ముస్లిం మైనారిటీ సెల్ ఉదారంగా వ్యవహరిస్తోందన్నారు. విద్యార్థులతో పాటు, నిరుద్యోగ యువతకు అండగా నిలిచేలా మైనారిటీ సెల్ భవిష్యత్ లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ప్రత్తిపాటి ఆకాంక్షించారు. అనంతరం ముస్లిం ఖాబరస్తాన్ లో బోరు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, బేరింగ్ మౌలాలి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, షేక్ కరిముల్లా, నిర్వాహకులు ఖాజా హుస్సేన్, షేక్ జానీ, షేక్ సుభాని (చోటు), మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పిన్నెల్లి బ్రదర్స్ పై అక్రమ కేసులను బనాయించడం కూటమి ప్రభుత్వం మానుకోవాలి

**ప్రజాస్వామ్య బాటలో నడవాలి- రెడ్ బుక్ రాజ్యాంగాన్ని వీడాలి**

**కారంపూడి వైయస్సార్సీపి గ్రామ కమిటీ**

పెన్ పవర్ కారంపూడి వెంకటేష్ పెనుగొండ్ల జనవరి 29:--

పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలో పిన్నెల్లి బ్రదర్స్ పై అక్రమ కేసులను మానుకోవాలని పల్నాడు లో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని వైసీపీ పట్టణ అధ్యక్షులు బొమ్మిన ఆల్లయ్య అన్నారు. గురువారం కారంపూడి పట్టణంలోని పల్నాటి వీర్లల అంకాలమ్మ తల్లి దేవాలయం లో పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, తమ సోదరుడు వెంకటరామిరెడ్డి కి బెయిల్ మంజూరు కావాలంటూ వైసిపి నేతలు ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గంలోని వెల్దుర్తి మండలం, గుండ్లపాడులో ఇటీవల జరిగిన జంట హత్య కేసులో ఎలాంటి సంబంధం లేకపోయినా.. కక్ష సాధింపులతోనే.. కూటమి ప్రభుత్వం పకడ్బందీగా కేసులు పెట్టి జైలు పాలు చేశారంటూ ఆరోపించారు. ఈరోజుకి అక్రమంగా కేసు బనాయించి 50 రోజులు జైలు లో ఉంచారన్నారు. కేవలం అక్రమంగా కేసు బనాయించి తమ నాయకులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. తమ నాయకులు పైన



ఎన్ని కేసు పెడితే అంత ఉత్సాహంగా కార్యకర్తలు పనిచేస్తారని గుర్తుపెట్టుకోవాలి అన్నారు. 2029లో ఆంధ్రప్రదేశ్ లో వైసిపి పార్టీ జెండా ఎగరవేయటం ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమం పల్నాడు జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు కొమ్ము చంద్రశేఖర్, సీనియర్ నాయకుడు అక్బర్, చిలుకూరు చంద్రశేఖర్ రెడ్డి, జడ్పిటిసి షేక్ షఫీ, బొగ్గవరపు నాగరాజు, సయ్యద్ జిలాని, మరి శేషయ్య, గుండెబోయిన శివ, షేక్ మస్తాన్, బొంకూరి శివ నాగేశ్వరరావు, కిల్లా కాశి, కిల్లా రత్నకుమారి, బత్తులు భైరాగి, స్సైలాబు, వాలంటరీ ప్రసాద్ వైసీపీ నేతలు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాలుగోన్నారు.




# అటహాసంగా వ్యవసాయ ఎగ్జిబిషన్ ప్రారంభం...



బపెన్ పవర్,గుంటూరు: జనవరి, 29. గుంటూరులో అఖిల భారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సమావేశాల సందర్భంగా మొదటి రోజు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో వ్యవసాయ అనుబంధ ఉత్పత్తుల ఎగ్జిబిషన్ అట్టహాసంగా ప్రారంభమైంది. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ఆర్. శారదా జయలక్ష్మి రిబ్బన్ కట్ఎ చేసి ఎగ్జిబిషన్ ప్రారంభించారు. ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి విజు కృష్ణన్, ఆహ్వాన సంఘం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి. కృష్ణయ్య, కె. ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అతిథులకు రైతులు బొకేలు అందజేసి ఎగ్జిబిషన్కు స్వాగతం పలికారు. విసి శారద జయలక్ష్మి, విజుకృష్ణన్, ఇతర నాయకులు అన్ని స్టాల్స్ ను పరిశీలించి ఉత్పత్తులు వాటి ఉపయోగాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఎగ్జిబిషన్ తిలకించేందుకు గుంటూరు, పల్నాడు జిల్లాల నుండి రైతులు, మహిళా రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులతోపాటు, వివిధ పాఠశాలలు, కళాశాల విద్యార్థులు రైతుల కోసం రూపొందించిన నమూనాలతో ఏర్పాటు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అలాగే లలిత హాస్పిటల్ వారు ఏర్పాటు చేసిన వైద్య పరీక్షల స్టాల్ లో ఉచిత బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ప్రజాశక్తి పుస్తక ప్రదర్శన స్టాల్స్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్లు ఎన్ వేణుగోపాల్, రావూరి వీర రాఘవయ్య, కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వై రాధాకృష్ణ, ఎం హరిబాబు తదితరులు పాల్గొన్నారు

# పల్నాడు జిల్లా బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా వూరా లక్ష్మీ సుజాత నియామకం



నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి

జనవరి 29: పల్నాడు జిల్లా బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా నరసరావుపేట పట్టణానికి చెందిన వూరా లక్ష్మీ సుజాతను నియమిస్తూ, గురువారం నాడు నరసరావుపేట పట్టణంలోని పల్నాడు జిల్లా బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఏలూరి శశి కుమార్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏలూరి శశి కుమార్ మాట్లాడుతూ, వూరా లక్ష్మీ సుజాత గత 20 సంవత్సరాలుగా బీజేపీ పార్టీలో నియమ నిబద్ధతతో పనిచేస్తూ, వివిధ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించారని ప్రశంసించారు. గతంలో బీజేపీ తరఫున కౌన్సిలర్గా స్వల్ప ఓట్ల తేడాతో పోటీ చేసి ఓడిపోయినప్పటికీ, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా అనేక సేవా కార్యక్రమాలను పార్టీ నియమావళి ప్రకారం విజయవంతంగా నిర్వహించారని తెలిపారు. ఆమె సమర్థతను గుర్తించి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్ష పదవిని అప్పగించినట్లు అయన వెల్లడించారు. వూరా లక్ష్మీ సుజాత తాతగారు అరవపల్లి సుబ్బారావు నాటక రంగంలో దిట్టగా పేరు గాంచినవారని ఆయన గుర్తు చేశారు. ఇకముందు జిల్లా స్థాయిలో బీజేపీని మరింత పటిష్టం చేయాలని లక్ష్మీ సుజాతకు సూచించారు. ఈ కార్యక్రమంలో గంటా విజయభాస్కర్ రెడ్డి, గట్ట హేమంత్ కుమార్, కాటా అంజినారెడ్డి, ఇత్తడి కిరణ్ కుమార్, దేవిశెట్టి శ్రీనివాస గుప్తా, రావూరి నారాయణ, చేగు వెంకటేశ్వరరావు, పెనుగొండ ప్రసాద్, క్రోసూరు గాయత్రి, నేరెళ్ల విజయలక్ష్మి, దేవిశెట్టి సుధారాణి, కోట వాణి, మేళ్లచెరువు నాగ మల్లికా, అలాగే వాసవి కామధేను క్లబ్ మహిళలు పాల్గొని అభినందించారు. లక్ష్మీ సుజాత భర్త వూరా భాస్కరరావు స్టేట్ మరియు ఇండియా రైస్ మిల్లర్స్ అసోసియేషన్లో పలు బాధ్యతలు నిర్వహిస్తూ, ప్రస్తుతం పల్నాడు జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్నారు.

# రహదారి భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలి

**-నరసరావుపేట ఎమ్మెల్యే డా. చదలవాడ అరవింద్ బాబు**




నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి

జనవరి 29: నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు గురువారం నాడు రహదారి భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ శాతం యువకులే ప్రాణాలు కోల్పోతుండడం ఆందోళనకర విషయమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ వినియోగించాల్సిన అవసరం ఉందని అయన తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, అటువంటి చర్యలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. అలాగే, వేగ నియంత్రణ పాటించడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని అయన పిలిపారు. ప్రతి పౌరుడు ట్రాఫిక్ నిబంధనలను గౌరవిస్తూ బాధ్యతగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. రహదారి భద్రత అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా, ప్రతి పౌరుని సామాజిక బాధ్యత అని డా. చదలవాడ అరవింద్ బాబు స్పష్టం చేశారు






# ఫిబ్రవరి 1న శ్రీ షిరిడి సాయి సత్యసాయి 20వ వార్షికోత్సవం

మండల కేంద్రమైన కారంపూడి లోని ఆర్యవైశ్య వీధిలో ఉన్న శ్రీ శిరిడి సాయి సత్య సాయి మందిరం 20వ వార్షికోత్సవం సందర్భంగా ఫిబ్రవరి ఒకటో తేదీన జరగనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు వెచ్చ వరలక్ష్మణరావు, తుమ్మేపల్లి నాగేశ్వరావు, చింత ఎలమంద, గణితి అమరయ్య, సూరే ప్రసన్న రామకృష్ణ, వెంకట సుబ్రహ్మణ్యం, వెచ్చ వాసు, యోగేశ్వరరావు, గురువారం తెలిపారు దేవాలయంలో సుప్రభాత సేవ నగర సంకీర్తన గణపతి పూజ కార్యక్రమాలు జరుగుతాయని వారు తెలిపారు వార్షికోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు.సత్యసాయి బాబా 100 వ జయంతి సందర్భంగా విద్యార్థులకు డ్యూటీ ఇస్ గాడ్ అనే అంశంపై వ్యాసరచన పోటీలు జిల్లా రాష్ట్ర గ్రామస్థాయిలో నిర్వహించడం జరిగిందని గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు వార్షికోత్సవ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని తీర్థ ప్రసాదాలు స్వీకరించి జయప్రదం చేయవలసిందిగా కోరారు...



# పెద్దకళ్లేపల్లి - వెంకటాపురం రోడ్డుకు ఎమ్మెల్యే శంకుస్థాపన

పెన్ పవర్ చల్లపల్లి జనవరి 29
మోపిదేవి మండల పరిధిలోని పెద్దకళ్లేపల్లి - వెంకటాపురం ప్రధాన రహదారి నిర్మాణ పనులను గురువారం అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ శంకుస్థాపన చేసి ప్రారంభించారు. నాబార్డ్ నిధులు రూ.2.60 కోట్లతో వెంకటాపురం నుంచి పెద్దకళ్లేపల్లి వరకూ 4.4కిలోమీటర్లు పొడవు, 3.75 మీటర్లు వెడల్పుతో నూతన రహదారి నిర్మాణం చేపట్టారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ తోట కనకదుర్గ, ఇంచార్జి ఎంపీపీ నడకుదుటి జననికుమారి, వైస్ ఎంపీపీ కడవకొల్లు సీతా రామాంజనేయులు, సర్పంచ్ అరజా సంధ్యారాణి, పంచాయతీరాజ్ ప్రాజెక్ట్స్ డీఈఈ నాగరాజు, ఏఈఈ భరద్వాజ, ఎంపీటీసీ అరజా ఆశాదేవి, సొసైటీ ఛైర్మన్ అరజా రాధిక, టీడీపీ మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, గ్రామ ప్రముఖులు అరజా కిరణ్ కాంత్, టీసీ అధ్యక్షులు గొర్రెపాటి దుర్గా నాగేశ్వరరావు, తోట కృష్ణాంజనేయులు, అడపా రాంబాబు, బాదర్ల లోలాక్షుడు పాల్గొన్నారు

# ఉన్నత పాఠశాలలు ఆకస్మికంగా తనిఖీ..

.విద్యాశాఖ అధికారి షేక్ సలీం భాష...

బపెన్ పవర్, గుంటూరు, జనవరి, 29.
గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాష గుంటూరు నగరంలోని కె ఎస్ ఆర్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల మరియు అదే ప్రాంగణంలో ఉన్న ప్రాథమిక పాఠశాల, హిందూ కాలేజ్ హై స్కూల్ , యాదవ ఉన్నత పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నల్లపాడు లను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యాలు, పదో తరగతి విద్యార్థులకు జరుగుతున్న 100 రోజుల ప్రణాళిక అమలు తీరును, 9వ తరగతి విద్యార్థుల సిలబస్ పరిశీలించారు ఆయా పాఠశాలల లో వచ్చే విద్యా సంవత్సరానికి విద్యార్థుల నమోదు పెంచేందుకు ఇప్పటినుండే గ్రామస్తులు మరియు తల్లిదండ్రుల సహకారంతో తమ క్యాచ్ మెంట్ ఏరియాలో ఉన్న విద్యార్థులందరినీ తమ పాఠశాలలో చేరే విధంగా ప్రణాళిక ఏర్పరుచుకోవాలని , ప్రవేట్ పాఠశాలల కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండే విధంగా ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులను కృషి చేయాలని అన్నారుఈ సందర్భంగా హిందూ కాలేజీ హైస్కూల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజనమును పరిశీలించారు ఈ సందర్భంగా వారు కోడిగుడ్లు మరియు చిక్కిలను పరిశీలించి వాటిపై ఉన్న గడువును ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పరిశీలించుకోవాలని నాణ్యత విషయంలో రాజీ పడవద్దని సలీం భాష అన్నారు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి నూరు శాతం జి ప్లాన్ సాధించాలని అన్నారు



02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# వైసీపీ ఎమ్మెల్యేలు, నేతలకు ఎమ్మెల్యే గళ్లా మాధవి సవాల్...



బపెన్ పవర్, గుంటూరు, జనవరి, 29.
కల్తీ నెయ్యి వ్యవహారంపై వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ధైర్యం ఉంటే అసెంబ్లీలో చర్చకు రావాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి సవాల్ విసిరారు. గురువారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ...201924 వైసీపీ పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానానికి కల్తీ నెయ్యి సరఫరా జరిగిందని, సుప్రీంకోర్టు నియమించిన సిట్ స్పష్టంగా నిర్ధారించిందని, అదే నెయ్యిని శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో ఉపయోగించడంతో కోట్లాది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరుమలకు నెయ్యి సరఫరా టెండర్లకు సంబంధించిన కఠిన నిబంధనలను సడలించి, కల్తీ నెయ్యి సరఫరా చేసే సంస్థలకు మార్గం సుగమం చేసిందన్నారు. 29-02-2020న టీటీడీ బోర్డు తీర్మానం ద్వారా నాణ్యత ప్రమాణాలకు తిలోదకాలు ఇచ్చారని విమర్శించారు.ఐదేళ్లలో టీటీడీకి 1.61 కోట్ల కిలోల నెయ్యి కొనుగోలు చేయగా, అందులో సుమారు 60 లక్షల కిలోలు కల్తీ నెయ్యి ఉండటంతో దాదాపు 20 కోట్ల లడ్డూలు తయారయ్యాయని సిట్ వెల్లడించిందన్నారు. ల్యాబ్ నివేదికల్లో జంతు కొవ్వు, రసాయన పదార్థాలు బయటపడినా అప్పట్లో ఎలాంటి చర్యలు తీసుకోలేదని, దేవుడిపై నమ్మకం లేకే వైసీపీ ఈ అపవిత్ర చర్యలకు పాల్పడిందని, ఈ అంశంపై వైసీపీ సభ్యులతో కలిసి జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీలో చర్చకు రావాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి డిమాండ్ చేశారు.

# తిరుమల తిరుపతి పవిత్రతను దెబ్బతీస్తారా ?

- జగన్ పై ఎమ్మెల్యే నసీర్ ఫైర్..



బపెన్ పవర్, గుంటూరు, జనవరి, 29.
దేవదేవుడు శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ లడ్డూ ప్రసాదాల తయారీలోనూ అవినీతికి పాల్పడిన నీచచరిత్ర వైసీపీ దని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ ఛైర్మన్ నసీర్ అన్నారు. తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగించిన విషయంపై గురువారం స్థానిక లాలాపేట వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద భక్తులు, కూటమి నాయకులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ జగన్ సైకో పాలనలో అంతా అవినీతి, అరాచకం రాజ్యమేలిందని విమర్శించారు. కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీస్తూ తిరుమల తిరుపతి దేవస్థానానికి సరఫరా చేసే నెయ్యిలో కల్తీకి పాల్పడటం దుర్మార్గమని మండిపడ్డారు. సుప్రీంకోర్టు తీర్పు ద్వారా తెలుగుదేశం పార్టీ చెప్పింది నిజమైందన్నారు. సుమారు 20 లక్షలకుపైగా లడ్డులు కల్తీ అయ్యాయనే విషయం స్పష్టం చేశారన్నారు. కల్తీ నెయ్యి విషయంలో బుకాయించే అంబటి రాంబాబు తమ ప్రభుత్వంలో తప్పు జరగలేదని విషయాన్ని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ప్రమాణం చేసి చెప్పగలరా అని ప్రశ్నించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్తుల విషయంలో అవినీతికి పాల్పడటం నీచమైన విషయమన్నారు. అప్పటి తిరుమల తిరుపతి దేవస్థానం సభ్యులుగా ఉన్న వారిలో కొందరిని గైర్హాజరు పరిచి దుర్మార్గాలకు పాల్పడ్డారని విమర్శించారు.





# కొండవీడు ఉత్సవాలతో రాష్ట్ర ఖ్యాతి జాతీయస్థాయిలో ఇనుమడించాలి

**: మాజీమంత్రి ప్రత్తిపాటికి సీఎం సూచన**

**-బుధవారం రాత్రి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలిసి కొండవీడు ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లను వివరించిన ప్రత్తిపాటి.**

**-నియోజకవర్గ సమస్యల పరిష్కారం.. అభివృద్ధి నిధుల కేటాయింపుపై చొరవ చూపాలని సీఎంను కోరిన ఎమ్మెల్యే.**

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 29 :
చిలకలూరిపేట : చారిత్రక వైభవానికి ప్రతీకగా నిలిచిన కొండవీడు కోట సాంస్కృతిక ఉత్సవాల నిర్వహణ రాష్ట్రం గర్వించేలా, ఏపీ ఖ్యాతి జాతీయస్థాయిలో ఇనుమడించేలా అంగరంగవైభవంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.బుధవారం రాత్రి ముఖ్యమంత్రిని క్యాంపు కార్యాలయంలో కలిసి కొండవీడు ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్ల గురించి తెలియచేసినట్టు ప్రత్తిపాటి చెప్పారు. ఫిబ్రవరి 7, 8 తేదీల్లో నిర్వహించే ఉత్సవ ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తంచేసిన ముఖ్యమంత్రి, భారీసంఖ్యలో తరలివచ్చే పర్యాటకులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో నిర్వహణ ఏర్పాట్లు పూర్తిచేయాలని సూచించారని ప్రత్తిపాటి చెప్పారు. కొండవీడు మార్గంలో చౌడవరం వద్ద రూ.220కోట్ల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన టన్నెల్ నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభమయ్యేలా చూడాలన్న విజ్ఞప్తిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

**నాటకోత్సవాల ప్రచార పత్రాలు ఆవిష్కరించిన సీఎం**

తెలుగునాటక పరిషత్తుల సమ్మేళన సంఘం - యడ్లపాడు, నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా -ఢిల్లీ వారి సంయుక్త సారథ్యంలో ఫిబ్రవరి 6 నుంచి 10 వరకు గుంటూరులో జరిగే భారత్ రంగ్ అంతర్జాతీయ నాటక మహోత్సవం ప్రచార పత్రాలను ముఖ్యమంత్రి స్వయంగా ఆవిష్కరించారని ప్రత్తిపాటి తెలియచేశారు. ఈ సందర్భంగా గుంటూరులో జరిగే నాటకోత్సవాలకు నిర్వాహకులు, తాను ముఖ్యమంత్రిని ప్రత్యేకంగా ఆహ్వానించినట్టు ఆయన తెలిపారు. తెలుగునాటక పరిషత్తుల సంఘం నిర్వాహకులు ముత్తవరపు సురేశ్ బాబు సమాజశ్రేయస్సు, ప్రజాచైతన్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఏటా ఘనంగా నిర్వహించే నాటకమహోత్సవాల విశిష్టతను సీఎం కు వివరించారని, సురేశ్ కృషిని ముఖ్యమంత్రి ప్రశంసించారని ప్రత్తిపాటి తెలిపారు

# గీత కార్మికుని బిడ్డ అబ్కారీ శాఖ అధికారిగా



వేమూరు,భట్టిప్రోలు పెన్ పవర్ జనవరి.29:
కల్లుగీత కార్మికునుగా జీవనాని సాగించే కార్మికుని కుమారుడు నేడు అబ్కారి శాఖ అధికారిగా ఉద్యోగం సాధించాడు, ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ టు ఫలితాల్లో వేమూరు మండలం బలిజేపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు బెల్లంకొండ వెంకటేశ్వరరావు రాఘవమ్మల కుమారుడు బెల్లంకొండ రామయ్య రాయుడు ఎక్సైజ్ శాఖ సబ్ ఇన్స్పెక్టర్గా గ్రూప్ 2 ఫలితాల్లో ఉద్యోగం సాధించాడు, సాధారణ కూలీగా పనిచేసే వెంకటేశ్వరరావు చదివించే స్తోమత లేకపోయినా తాను పడే కష్టం బిడ్డలు పడకూడదన్న ఉద్దేశంతో పెద్దల ఆశీస్సులతో పిల్లలకు విద్యాభ్యాసం చేయించారు, స్థానిక కృష్ణ చైతన్య పబ్లిక్ స్కూల్ అధినేత జొన్నలగడ్డ విజయ్ బాబు తోడ్పాటుతో ఉచితంగా ఎలిమెంటరీ స్కూల్ వరకు వేమూరులోని విద్యాభ్యాసం చేశారు, అనంతరం రేపల్లె క్రిస్టియన్ రెసిడెన్షియల్ స్కూల్లో హాస్టల్ విద్యార్థిగా,కొంతకాలం తరువాత కావూరు ప్రభుత్వ హాస్టల్లో ఉండి విద్యాభ్యాసం చేశారు, పదో తరగతి ఇంటర్మీడియట్ తమకు స్ఫూర్తి ప్రదాత ఎన్నారై విద్యాసంస్థల అధినేత ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఉచితంగా విద్యనందించారని బెల్లంకొండ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు, రామయ్య రాయుడు ఒంగోలులో బీటెక్ పూర్తి చేసి బ్యాంకు జాబ్ పొందారు మండలంలోని జంపని కెనరా బ్యాంక్ మేనేజర్ పనిచేస్తూ 2024 గ్రూప్ 2 పరీక్ష వ్రాసి ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్గా ఎంపికయ్యారు, ఈ సందర్భంగా రామయ్య రాయుడు విలేకరులతో మాట్లాడుతూ కష్టపడి చదివి ఉన్నత ఉద్యోగం సాధించి పదిమందికి మంచి చేయాలనే సదుద్దేశంతోనే సాధించగలిగానని పేర్కొన్నారు

# సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడపడం ప్రమాదకరం మోటారు వాహనముల తనిఖీ అధికారిణి ఎన్.ప్రసన్న కుమారి

పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 29: ప్రతి ఒక్కరు రోడ్డు రూల్స్ పాటిస్తే నే ప్రమాదాల నివారణ సాధ్యమౌతుందని మోటారు వాహనముల తనిఖీ అధికారిణి ఎన్.ప్రసన్న కుమారి అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా జిల్లా రవాణా శాఖ అధికారి టి.కె.పరంధామ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు రహదారి భద్రత పై అవగాహన కార్యక్రమం నివృవహించారు . ఈ సందర్భంగా ప్రసన్న కుమారి మాట్లాడుతూ విద్యార్థులు రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరు రోడ్డు రూల్స్ పాటించినప్పుడే ప్రమాదాల నివారణ పూర్తిగా సాధ్యమవుతుందని అన్నారు. యువత ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారని, రోడ్డు రూల్స్ పాటించక పోవడమే దీనికి కారణమని తెలిపారు. విద్యార్థులు యాక్సిడెంట్స్ బారిన పడితే మంచి భవిష్యత్తు ను కోల్పోతారని, ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. 18 సంవత్సరాల నిండి వారు డ్రైవింగ్ లైసెన్స్ పొందే వరకు వాహనాలను నడపవద్దని ఆమే విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్ శ్రీమన్నారాయణ మాట్లాడుతూ మోటార్ సైకిల్ నడిపే ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడపడం ప్రమాదకరమని విద్యార్థులకు తెలిపారు. ఈ సమావేశంలో మెడికల్ ఆఫీసర్ ఎ.నరేంద్ర కుమార్ ఫస్ట్ ఎయిడ్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి. కిషోర్ బాబు, బాపట్ల ఇంజనీరింగ్ కాలేజ్ ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ డి. నిరంజన్ బాబు మరియు ఇంజనీరింగ్ కళాశాల సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి అమ్ముతున్న ఇద్దరు యువకులను అరెస్ట్ చేసిన పాత గుంటూరు పోలీసులు...

పెన్ పవర్, గుంటూరు, జనవరి, 29.
గుంటూరు జిల్లాలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో పాత నేరస్తులపై నిఘా పెట్టి, ముమ్మర తనిఖీలు నిర్వహిస్తూ, అటువంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలు జారీ చేశారు.
ఎస్పీ ఆదేశాల మేరకు ఈస్ట్ డి.ఎస్పి అబ్దుల్ అజీజ్ ని పర్యవేక్షణ లో పాత గుంటూరు పోలీస్ స్టేషన్ సీఐ శ్రీ వెంకట ప్రసాద్ తన పరిధిలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల కేసుల్లో నిందితులుగా ఉన్న గంజాయి అమ్మే వారి పై నిఘా పెట్టి, వారి కదలికలను ఎప్పటికప్పుడు పసిగడుతూ ఎవరైనా గంజాయి కార్యకలాపాలు నిర్వహిస్తుంటే, వారిపై ఆకస్మిక దాడులు నిర్వహించి అరెస్ట్ చేస్తున్నారు.దీనిలో భాగంగా ఈ రోజు అనగా ది.29.01.2026 వ తేది న పాత గుంటూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇస్రాయెల్ పేట రైల్వే ట్రాక్ ప్రక్కన గల ఖాళీ స్థలం లో గంజాయి కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని రాబడిన సమాచారం మేరకు ఆకస్మిక దాడులు నిర్వహించి ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి 1300 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.
నిందితుల మరియు కేసు వివరాలు
ఏ 1) సయ్యద్ బాష, చిన్న బాష సన్నాఫ్ బాష, హుస్సేన్, వయస్సు: 30 సం.లు., కులము: ముస్లిం, నివాసము. 1 వ లైను, ఇస్రాయెల్ పేట, పాతగుంటూరు, గుంటూరు టౌన్
ఏ 2) గుంజి గోపి కృష్ణ, గోపి సన్నాఫ్ ఆంజనేయులు, వ.30 సం.లు., కులము: యాదవ, నివాసము. 12 వ లైను, శారదా కాలని, గుంటూరు టౌన్, ప్రస్తుతము అప్పలస్వామి క్వారీ దగ్గర, సాయిబాబా గుడి రోడ్, భవానిపురం, విజయవాడ
ఇద్దరు ముద్దాయిలు గంజాయి త్రాగడానికి అలవాటు పడి, తమ చెడు వ్యసనాలను తీర్చుకోవడానికి మరియు సులువుగా ఎలాగైనా డబ్బు సంపాదించాలని నిర్ణయము తీసుకోని సీతానగరము 4 వ లైను, గంగానమ్మ గుడి దగ్గర నివాసము ఉండే ముక్కోటి రాము వద్ద మరియు అరకు నుండి గంజాయి కొనుగోలు చేసి, ఎక్కువ ధర కి అమ్ముతూ ఉండగా పోలీస్ వారు మధ్యవర్తుల సమక్షము లో ముద్దాయిల నుండి 1300 గ్రాముల గంజాయిని గంజాయి స్వాదీన పరచుకొని, నిందితులని అరెస్ట్ చేయడం జరిగింది.
ఈ సందర్భంగా గుంటూరు జిల్లా ఈస్ట్ స్ డిఎస్పి అయిన అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ..
గుంటూరు జిల్లా ఈస్ట్ సబ్ డివిజన్ లో గంజాయి మహమ్మారిని కూకటివేళ్ళతో పెకలించి, నిర్మూలించడానికి పటిష్ట ప్రణాళికలు రూపొందించామని, పోలీస్ స్టేషన్ స్థాయిలో ప్రత్యేక పోలీస్ బృందాలను నియమించి, ఈగల్ టీం వారితో సమన్వయం చేసుకుంటూ గంజాయి విక్రయం,



వినియోగం మరియు సరఫరా చేసే వారిని కనిపెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.
గంజాయి కేసుల్లోని పాత నేరస్తులపై నిఘా పెట్టి, వారి కదలికలు, వారు చేసే పనులు, వారి జీవన విధానం, వ్యవహార శైలి వంటివి పరిశీలిస్తూ ఎక్కడైనా ఏవైనా అనుమానాస్పద విషయాలు వారిలో కనిపిస్తే వెంటనే వారిని అరెస్ట్ చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాము. తరచుగా గంజాయి కేసుల్లో నిందితులుగా ఉన్న వారిపై పీడీ యాక్ట్ ప్రయోగించడం మరియు నూతన పీట్ ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కూడా కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు.
పై కేసులో నిందితులను అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనబరిచిన గుంటూరు ఈస్ట్ డి.ఎస్పి అబ్దుల్ అజీజ్ ని, పాత గుంటూరు సిఐ
వెంకట ప్రసాద్ ని, మరియు హెడ్ కానిస్టేబుల్స్ రామరావు, మోహన్, నూరుద్దీన్ లను గుంటూరు జిల్లా ఎస్పి వకుల్ జిందాల్, అభినందించినారు.

# పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి :

**పశుసంవర్ధక శాఖ అదనపు సంచాలకులు డా. రజినీ కుమారి..**

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 29 :
ఎడ్లపాడు: ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 19 నుంచి 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు సంచాలకులు డా. రజినీ కుమారి సూచించారు. ఈ శిబిరాలు పాడి పరిశ్రమ అభివృద్ధికి కీలకమని,సకాలంలో టీకాలు, సరైన పోషణతో పశుపోషకుల ఆర్థికాభివృద్ధి సాధ్యమని ఆమె తెలిపారు.ఎడ్లపాడు మండలంలోని వంకాయలపాడు, కారుచోల, గుత్తావారిపాలెం గ్రామాల్లో జరుగుతున్న శిబిరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన డా. రజినీ కుమారి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను ప్రోత్సహించే దిశగా అనేక పథకాలు అమలు చేస్తోందని తెలిపారు.పశువులకు వ్యాధి నిరోధక టీకాలు సమయానుకూలంగా వేయించుకోవడం, పశు వైద్యుల సూచనల మేరకు పోషణ, నిర్వహణ చర్యలు అమలు చేయడం చాలా ముఖ్యమని ఆమె పిలుపునిచ్చారు. పశుసంవర్ధక శాఖ ద్వారా అందుతున్న ఉచిత వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలు, కృత్రిమ గర్భధారణ, సలహాలు, సబ్సిడీ పథకాలు, పాడి అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిగా వాడుకోవాలని డా. రజినీ కుమారి సూచించారు. ఈ శిబిరాలు గ్రామీణ పశుపోషకులకు వరం, పాడి పరిశ్రమకు బలమైన పునాది అవుతాయని ఆమె అన్నారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా డిస్ట్రిక్ట్ యానిమల్ హస్బెండ్రీ ఆఫీసర్ డా. బి.శ్రీనివాసరావు, డిప్యూటీ డైరెక్టర్ డా.రామారావు, యడ్లపాడు ఏరియా



పశువైద్యశాల సహాయ సంచాలకులు డా. ఎం.నాగేశ్వరరావు, చిలకలూరిపేట ఏరియా సహాయ సంచాలకులు డా. వై. రాధాకృష్ణ, జగ్గాపురం పశు వైద్యాధికారి బి. కవిరెడ్డి,తిమ్మాపురం పశువైద్యాధికారిణి కలిషాబేగం, పారా సిబ్బంది, అనిమల్ హస్బెండ్రీ అసిస్టెంట్లు, గోపాల మిత్రులు పాల్గొన్నారు

# కొండవీడు అభివృద్ధితో గ్రామాల అభివృద్ధి : ప్రత్తిపాటి

**సొలస చిరుమామిళ్ల మధ్య రూ.1.40 కోట్లతో నిర్మించే బీటీరోడ్డుకు శంకుస్థాపన చేసిన మాజీమంత్రి.**

**రూ.15 లక్షలతో నిర్మించే పాఠశాల ప్రహరీ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే.**

**ప్రజల కోసం చేసే అభివృద్ధిని అందరూ స్వాగతించాలి : ప్రత్తిపాటి**

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 29 :
కొండవీడు : కోటకు పూర్వ వైభవం వస్తే.. దాని చుట్టుపక్కలున్న అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, ఈ రెండు అంశాలు ఒకదానికొకటి ముడిపడి ఉన్నాయని, అలానే సమీపగ్రామాల్లోని భూముల ధరలు పెరుగుతాయని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గ్రామస్థాయి నాయకత్వం ఎప్పుడూ ఒకే తాటిపై నిలవాలని, బహునాయకత్వంతో ప్రజలకు, గ్రామాలకు నష్టమే జరుగుతుందన్నారు. ప్రజలకోసం చేసే మంచిని అందరూ మనస్ఫూర్తిగా స్వాగతించాలి గానీ, అభిప్రాయబేధాలతో వ్యవహరించకూడదన్నారు. యడ్లపాడు మండలం సొలస గ్రామం నుంచి నాదెండ్ల మండలం చిరుమామిళ్ల వరకు రూ 1.40 కోట్లతో వేయనున్న బీటీ రోడ్డుకు ప్రత్తిపాటి గురువారం శంకుస్థాపన చేశారు. అలానే సొలసలోని ఎంపీపీ పాఠశాల చుట్టూ రూ.15 లక్షలతో నిర్మించే ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. చిరుమామిళ్ల వరకు వేసే బీటీ రోడ్డు మార్చినాటికి పూర్తయ్యేలా చూడాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. రాష్ట్రప్రభుత్వ నిధులతో చేపట్టే అభివృద్ధి పనుల్లో ఆలస్యం జరగడానికి వీల్లేదన్నారు. అనంతరం గ్రామస్తుల్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు.



తయారుచేయాలని ప్రత్తిపాటి గ్రామనాయకులకు సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, జవ్వాజి మధన్ మోహన్, కందిమల్ల రఘురామారావు , మద్దూరి శ్రీనివాస రెడ్డి, పోపూరి వెంకయ్య, ముద్దన నాగేశ్వరరావు, మద్దినేని శివరామకృష్ణ, పిచ్చి రెడ్డి, రామి రెడ్డి, ఏఈ బాలకుమార్, ఎంపీడీవో, ఎమ్మార్వో, అధికారులు, టీడీపీ నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రతి కార్యకర్తా..నాయకుడు క్రమశిక్షణ, పట్టుదలతో ప్రజలకోసం పనిచేయాలి**

ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటూ, వారికి ఎల్లప్పుడూ అండగా నిలిచే గ్రామ, మండలస్థాయి నాయకులు సమర్థవంతగా పనిచేస్తే, ప్రజలు ఎప్పుడూ టీడీపీ పక్షానే ఉంటారని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. నిజాయితీ, నిబద్ధతతో పాటు.. క్రమశిక్షణ పట్టుదలతో ప్రతి కార్యకర్త, నాయకుడు సుశిక్షితులైన సైనికుల్లా ప్రజలపక్షాన పనిచేయాలన్నారు. సొలస నాయకులైన వీరారెడ్డి, శ్రీనివాసరెడ్డిలు రామలక్ష్మణుల్లా గ్రామాభివృద్ధికి పాటుపడుతున్నారని ప్రత్తిపాటి ప్రశంసించారు. సొలస గ్రామస్తులు కోరిన అన్నిరకాల అభివృద్ధి పనుల్ని కూటమిప్రభుత్వంలోనే పూర్తిచేస్తామని ఆయన హామీ ఇచ్చారు. పంచాయతీ భవనం, మరో బ్రిడ్జి, రెండు డొంకల నిర్మాణ పనుల అంచనా వ్యయాలు



# భక్తిశ్రద్ధలతో భీష్మ ఏకాదశి

భట్టిప్రోలు, పెన్ పవర్ జనవరి, 29:
మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని సాధనమండలి బ్రహ్మ విద్యాశ్రమం నందు భీష్మ ఏకాదశి నీ భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లు సాధనమండలి బ్రహ్మ విద్యాశ్రమం అధ్యక్షురాలు బూర్లె అరుణ కుమారి తెలిపారు.ఈ సందర్భంగా అరుణ్ కుమారి మాట్లాడుతూ గురువారం ఉదయం నుండి ఆశ్రమంలో విష్ణు సహస్రనామ పారాయణ,మరియు గీత కర్పూర యజ్ఞం, భీష్మాచార్యుల చరిత్ర సత్సంగం జరిగినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పులికొండ దేవసేన ఆండాలు,కాళంగి హేమలత,బూరెల రాజరాజేశ్వరి,దర్శి శశికళ, బొలిశెట్టి జ్యోతిర్మయి, జల్లూరి వాణి మరియు భక్తులు పాల్గొన్నారు.



# నేతన్నల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**-నేతన్నలకు కూటమి ప్రభుత్వ శుభవార్త-ఏప్రిల్ 1 నుంచి చేనేతలకు ఉచిత విద్యుత్**

**-నాలుగు లక్షల కుటుంబాలకు లబ్ధి -ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**

పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 29:
రాష్ట్రంలో చేనేత వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న నేతన్నల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. చేనేత రంగాన్ని ఆదుకునే దిశగా ఏప్రిల్ 1 నుంచి మగ్గాలకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ పథకం కింద హ్యాండ్లూమ్ (చేనేత మగ్గం)లకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్ (మర మగ్గాలు)లకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించనున్నారు. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4 లక్షల మంది నేతన్నల కుటుంబాలకు ప్రత్యక్షంగా లబ్ధి చేకూరనుందన్నారు.విద్యుత్ చార్జీలు భారంగా మారడంతో గత కొన్నేళ్లుగా చేనేత రంగం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొందని ఎమ్మెల్యే ఏలూరి అన్నారు. ఆ పరిస్థితిని మార్చి, నేతన్నలకు ఆర్థిక భరోసా కల్పించేందుకే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుందని తెలిపారు.ఈ పథకం అమలుతో ప్రభుత్వంపై ఏడాదికి సుమారు రూ.85 కోట్ల మేర ఆర్థిక భారం పడినా, నేతన్నల భవిష్యత్తు దృష్ట్యా ఆ భారాన్ని భరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అదేవిధంగా, నేతన్నలకు సామాజిక భద్రత కల్పించే దిశగా 50 ఏళ్ల వయసు నుంచే నెలకు రూ.4 వేల పెన్షన్ అందిస్తున్నామని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి చేనేత కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నేతన్నల జీవితాల్లో ఆశాభావం నింపేలా తీసుకున్న ఈ నిర్ణయం చేనేత రంగానికి నూతన ఉత్సాహం తీసుకువస్తుందని అన్నారు. రానున్న రోజుల్లో కూడా చేనేత రంగ అభివృద్ధి, నేతన్నల సంక్షేమం కోసం ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.



# అద్దేపల్లి లో వరికుప్ప దగ్ధం: రూ 60 వేల ఆస్తి నష్టం.

భట్టిప్రోలు, పెన్ పవర్ జనవరి, 29:
గుర్తు తెలియని వ్యక్తులు వరి కుప్పకు నిప్పంటించి దగ్ధం చేసిన సంఘటన భట్టిప్రోలు మండలం అద్దె పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడు డొక్కు శివయ్య తెలిపిన వివరాల ప్రకారంభట్టిప్రోలు మండలం అద్దె పల్లి గ్రామానికి చెందిన ఎకరం పొలంలో వరి సాగు చేసి కుప్పగా వేసిన వరి కుప్పను గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేశారన్నారు. తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు తన ఎకరం వరికుప్పకు నిప్పంటించగా చూసి వెళ్లే సమయానికి పూర్తిగా దగ్ధమైందని తెలిపారు.సంఘటన స్థలాన్ని భట్టిప్రోలు ఎస్సై ఎం శివయ్య రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూ నుగుంట్ల సాయిబాబా, భట్టిప్రోలు మండల వైస్ ఎంపీపీ ఎడ్ల జయ సీలరావు, డొక్కు శ్రీనివాసరావు,ఖమ్మం సుధీర్,డొక్కు వెంకటేశ్వరరావు తదిత రైతులు వరికుప్పల సందర్శించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదును పురస్కరించుకుని ఎస్ఐ శివయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# అనారోగ్యం కారణంగా హాస్పిటల్ నందు చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నెరుసు సుశీల గారిని పరామర్శించినమాజీ ఎమ్మెల్యే సింహాద్రి...

చల్లపల్లి పెన్ పవర్ జనవరి 29
చల్లపల్లి మండలం, చల్లపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెరుసు రాఘవేంద్రరావు, నెరుసు యజ్ఞ నారాయణరావు, గార్ల మాతృమూర్తి నెరుసు సుశీల గారు ఇటీవల అనారోగ్యం కారణంగా హాస్పిటల్ నందు చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు, ఈరోజు సాయంత్రం చల్లపల్లి గ్రామంలోని వారి నివాసం వద్ద నెరుసు సుశీల గారిని పరామర్శించిన అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, రాష్ట్ర రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ సింహాద్రి రమేష్ బాబు గారు, వారి ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకుని జాగ్రత్తగా ఉండాలని అన్నారు..ఈ కార్యక్రమంలో చల్లపల్లి మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీరం వెంకట సత్యనారాయణ(నాని), వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి మోపిదేవి ద్వారకానాథ్, వైఎస్ఆర్సిపి నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్దుల్ అర్షద్, వైఎస్ఆర్సిపి మాజీ మండల సచివాలయాల కన్వీనర్ ఎడ్ల జగదీష్, వైఎస్ఆర్సిపి మండల యువజన విభాగం అధ్యక్షులు యువజన అధ్యక్షులు వెనిగళ్ళ జగదీష్, వైఎస్ఆర్సీపీ నాయకులు మత్తి రాంబాబు, మెండు వీరబాబు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# జన్మ జన్మల పాపం మూటగట్టుకున్న జగన్మోహన్ రెడ్డి.. -రాచకొండ లక్ష్మయ్య..

బపెన్ పవర్, గుంటూరు, జనవరి, 29.మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అక్రమాస్తుల వ్యవహారంలో భాగంగా సిబిఐ దాఖలు చేసిన 11వ చార్జిషీట్‌లో వైవీ సుబ్బారెడ్డి పేరును చేర్చారు. ఈ కేసులో ఆయనను ఏ-6గా పేర్కొన్నారు. 2004-2008 మధ్య కాలంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హౌసింగ్ బోర్డు భూములను (కూకట్‌పల్లి, గచ్చిబౌలి ప్రాంతాల్లో) ఇందూ ప్రాజెక్ట్స్ మరియు వసంత ప్రాజెక్ట్స్‌కు నిబంధనలకు విరుద్ధంగా కేటాయించిందని, ఈ ప్రక్రియలో వైవీ సుబ్బారెడ్డి తన పలుకుబడిని ఉపయోగించి లబ్ధి పొందారని సిబిఐ ఆరోపించింది. ఈ కేసును కొట్టివేయాలని దాఖలు చేసిన పిటిషన్‌ను 2024 మార్చిలో తెలంగాణ హైకోర్టు తిరస్కరించింది, అంటే ఈ కేసులో ఆయనపై విచారణ కొనసాగుతోంది.ఆ అనుభవం వున్న జగన్మోహన్ రెడ్డి బాబాయి, కొంచం జాగ్రత్తపడి ప్రస్తుతానికి తన పావు అప్పన్నను పావుగా ఇరికించి గుబులుగా చూస్తున్నాడు. కానీ దొరక్కపోదు ఎంతటి క్రిమినల్ అయినా? జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు



# పీలా బ్రదర్స్ పొలిటికల్ వార్

**విశాఖపట్టణం, జనవరి 29, పెన్ పవర్:** ఉమ్మడి విశాఖ జిల్లాలో పీలా ఫ్యామిలీ టీడీపీకి నమ్మిన బంటు వంటిది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి టీడీపీనే నమ్ముకుని రాజకీయాల్లో చక్రం తిప్పుతున్నారు. పీలా మహలక్ష్మీ నాయుడు దగ్గరి నుంచి టీడీపీ అధిష్ఠానం కూడా ఆ ఫ్యామిలీకి చాలా ఇంపార్టెన్స్ ఇస్తూ వస్తోంది. విశాఖ జిల్లాలో గవర సామాజికవర్గం నుంచి అత్యంత బలమైన నాయకత్వంగా ఉన్నారు పీలా ఫ్యామిలీ. మహలక్ష్మీ నాయుడు తర్వాత ఆయన కుమారులు రాజకీయాల్లోకి వచ్చారు. వ్యాపార వ్యవహారాలు సాగిస్తూ పాలిటిక్స్‌లో యాక్టీవ్‌గా ఉంటున్నారు. పీలా శ్రీనివాసరావు ప్రస్తుతం గ్రేటర్ విశాఖ కార్పొరేషన్ మేయర్‌గా ఉన్నారు. పీలా గోవింద్ అనకాపల్లి ఎమ్మెల్యేగా గతంలో పని చేసి ప్రస్తుతం అర్బన్ ఫైనాన్స్, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పోస్ట్‌లో కొనసాగుతున్నారు.అయితే విశాఖ పాలిటిక్స్‌లో పీలా బ్రదర్స్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారిపోయారు. క్యాడర్ మీద, కిందిస్థాయి నేతలపై చిర్రుబుర్రులాడుతూ..పెద్ద పెద్ద బహిరంగ వేదికలపై రచ్చ చేస్తూ టాక్ ఆఫ్ ది కాంట్రవర్సీగా ఉంటున్నారట. ఈ మధ్యే హోంమంత్రి అనిత అనకాపల్లి జిల్లాలో పర్యటించారు. ఆమె తిరుగు ప్రయాణమైన సమయంలో తన అనుచరులుతో కలిసి అనితతో మాట్లాడేందుకు పీలా గోవింద్ ప్రయత్నాలు చేశారు. అయితే తన బిజీ షెడ్యూల్ కారణంగా పీలా గోవింద్‌ను గమనించకుండా హోంమంత్రి కారెక్కి వెళ్లిపోయారుతాను పిలిచినా సరే కనీసం ఖాతరు చేయకుండా కారెక్కి వెళ్లిపోవడమేంటని పీలా గోవింద్ హోంమంత్రి అనితకు నేరుగా ఫోన్ కాల్ చేశారు. తన క్యాడర్ ముందు స్పీకర్ పెట్టి మాట్లాడారు. తాను మాజీ ఎమ్మెల్యేనని, లెక్క చేయకుండా వెళ్లిపోవడం ఏంటని రుసరుసలాడారు. దీంతో అనిత పరిస్థితిని వివరించి సర్ది చెప్పుకోవాల్సి వచ్చింది. తన అనుచరుల ముందు తనకు అవమానం జరిగిందంటూ పీలా గోవింద్ నానా యాగీ చేయడం చర్చనీయాంశంగా మారింది.ఇగో విషయంలో సోదరుడు పీలా గోవింద్‌కు తానేం తక్కువ కాదంటూ మేయర్ పీలా శ్రీనివాసరావు కూడా రెచ్చిపోయారు. విశాఖ ఉత్సవ్ ప్రారంభోత్సవ వేడుకలకు రాష్ట్ర మంత్రులు, జిల్లా ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. అయితే ప్రారంభోత్సవ సమయంలో వేదికపై సీట్ల సర్దుబాటులో భాగంగా కలెక్టర్ హరేందిర ప్రసాద్..జోక్యం చేసుకుని మేయర్ పీలా శ్రీనివాసరావును మరో చోటకు మారాలని సూచించారు. అంతే వెంటనే మేయర్ ఒంటికాలిపై లేచి కలెక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రేటర్ విశాఖ కార్పొరేషన్ మేయర్ అంటే కనీసం గౌరవం లేదా.? నన్నే సీటు మారమంటారా.? ప్రొటోకాల్ తెలియదా.? నీ సంగతి చూస్తా అంటూ వార్నింగ్ ఇచ్చారు. కలెక్టర్ సర్ది చెప్పబోయినా సరే పీలా శ్రీనివాసారవు ఏమాత్రం పట్టించుకోలేదు. వేదికపై నుంచి కిందకు వెళ్లిపోయారు. ఉత్సవ్ ఓపెనింగ్‌కు వచ్చిన ప్రజలు, అటు ప్రజాప్రతినిధులు మేయర్ గారి దూకుడును చూసి విస్తుపోయారట.పీలా సోదరులు ఇలా చిందులేయడం ఇదేం కొత్త కాదంట. ఎన్నికల టైమ్‌లో టీడీపీ అధిష్టానం అనకాపల్లి ఎమ్మెల్యే సీటును జనసేనకు కేటాయించడంతో అప్పటి టికెట్ ఆశావహుడు పీలా గోవింద్ చేసిన రచ్చ అంతా ఇంతా కాదంటున్నారు. ఏకంగా చంద్రబాబును వ్యతిరేకిస్తూ తన క్యాడర్‌ను రంగంలోకి దించి దిష్టిబొమ్మలు తగులపెట్టడం, ఫ్లెక్సీలు చించడం, చంద్రబాబు, లోకేశ్‌పై దూషణలకు దిగారంటూ గుర్తు చేస్తున్నారు.అలాగే పీలా శ్రీనివాసరావు కూడా గత కార్పొరేషన్ ఎన్నికలకు ముందు పలువురు కార్పొరేటర్లకు ఫండింగ్ చేసి చీటికి మాటికి రెచ్చిపోయేవారట.

అప్పట్లో పార్టీ పరిస్థితుల దృష్ట్యా నేతలంతా సర్దుకుపోయారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. టీడీపీ అధికారంలో ఉన్నా, విపక్షంలో ఉన్నా సరే పీలా సోదరులు ఏ మాత్రం మారడం లేదని తెలుగు తమ్ముళ్లు తలలు పట్టుకుంటున్నారట. చీటికి..మాటికి అలక పాన్పు ఎక్కడం.. లేకుంటే, సహనం కొల్పోయి, కోపంతో పక్కవారిపై అరవడం వీళ్లకు అలవాటుగా మారిందని గుసగుసలు పెట్టుకుంటున్నారట.తండ్రి మహలక్ష్మీ నాయుడు పార్టీకి వీర విధేయుడని..కుమారులకు అవకాశాలు ఇస్తే ఇలా రోడ్ల మీద వీరంగం వేసి పార్టీని బజారుకు ఈడుస్తున్నారని మండిపడుతున్నారు పలువురు తెలుగు తమ్ముళు ,, . ఈ అన్నదమ్ముల వ్యవహార తీరు ఎప్పుడు మారుతుందో..తమకు ఎప్పుడు ఈ తలపోటు తప్పుతుందోనని రగిలిపోతున్నారట టీడీపీ లీడర్లు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# నిధుల కోసం ఢిల్లీకి జనసేనాని



**కాకినాడ, జనవరి 29, పెన్ పవర్:** ఏపీ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎక్కువగా రాష్ట్రంలోనే ఉండి తన శాఖల పనులను పర్యవేక్షిస్తున్న విషయం తెలిసిందే. దాదాపు గత ఇరవై నెలల కాలంలో ఒకటి రెండు సందర్భాలు తప్ప ఆయన ఢిల్లీ వెళ్లలేదు. పరిపాలనపై పూర్తి పట్టు సాధించాలనే ఉద్దేశంతో శాఖల పనితీరును దగ్గరుండి చూసుకుంటూ నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు వెళ్తున్నారు. ఇదిలా ఉండగా, మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో పాటు మంత్రి నారా లోకేష్ తరచూ ఢిల్లీ పర్యటనలు చేస్తూ కేంద్ర మంత్రులతో సమావేశమై రాష్ట్రానికి అవసరమైన నిధుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.ఈ నేపథ్యంలో ఈసారి పవన్ కళ్యాణ్ కూడా ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారనే వార్త రాజకీయ వర్గాల్లో ఆసక్తిని కలిగిస్తోంది. కేంద్ర బడ్జెట్ సమావేశాల మధ్యలో ఆయన పర్యటన ఉండబోతుందని జనసేన లోక్‌సభాపక్ష నేత బాలశౌరి వెల్లడించారు. ఈ పర్యటనలో పవన్ కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల మంత్రులతో విడిగా భేటీ అయ్యి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అవసరమైన నిధులపై చర్చించనున్నారని తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర రాజధానిగా నిర్ణయించిన అమరావతి నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని కేంద్రం నుంచి రాబట్టడం ఆయన ప్రధాన లక్ష్యంగా ఉండనుందని చెప్పారు.అమరావతితో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి అదనపు నిధులు అవసరమని పవన్ కేంద్రం దృష్టికి తీసుకెళ్లనున్నారని జనసేన వర్గాలు పేర్కొంటున్నాయి. దేశ ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర హోంమంత్రి అమిత్ షా తో పవన్‌కు ఉన్న సాన్నిహిత్యాన్ని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రయోజనాల కోసం వినియోగించుకుంటారని పార్టీ నేతలు భావిస్తున్నారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఉన్నందున ఈ పర్యటన ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంటోంది.ఇటీవల కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఢిల్లీలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో కూడా జనసేన తన అభిప్రాయాలను స్పష్టంగా వ్యక్తం చేసింది. ఆ సమావేశంలో బాలశౌరి మాట్లాడుతూ అమరావతికి చట్టబద్ధత కల్పించేలా కేంద్రం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే యువతలో పెరుగుతున్న డ్రగ్స్ సమస్యపై తల్లిదండ్రుల్లో ఉన్న ఆందోళనను కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. డ్రగ్స్ నియంత్రణతో పాటు సోషల్ మీడియా దుర్వినియోగంపై కఠిన చట్టాలు అవసరమని, వీటిపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని జనసేన అభిప్రాయపడింది.అదేవిధంగా జల జీవన్ మిషన్ కింద ప్రతి గ్రామానికి తాగునీరు అందించే లక్ష్యంతో అన్ని జిల్లాలకు సరిపడా నిధులు కేటాయించాలని కోరింది. ఆక్వా కల్చర్ రంగంపై అమెరికా విధిస్తున్న పన్నుల ప్రభావం తీవ్రంగా ఉందని, ఆక్వా రైతుల సమస్యలపై పార్లమెంట్‌లో విస్తృత చర్చ జరిపి పరిష్కారం చూపాలని జనసేన కేంద్రాన్ని అభ్యర్థిస్తోంది. ఈ అన్ని అంశాలతో పవన్ కళ్యాణ్ ఢిల్లీ పర్యటన రాష్ట్ర భవిష్యత్తుకు కీలకంగా మారనుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**పిఠాపురం స్టేషన్ కు మహర్దశ**

కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌తో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాల గురించి అశ్వినీ వైష్ణవ్‌తో చర్చించిన పవన్ కళ్యాణ్ పిఠాపురంలో రైల్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు. రైల్ ఓవర్ బ్రిడ్జి లేని కారణంగా అనేక ఇబ్బందులు ప్రజలు పడుతున్నారని పవన్ కళ్యాణ్ కేంద్ర మంత్రికి తెలిపారు. మరొకవైపు పిఠాపురం రైల్వేస్టేషన్‌ను మోడల్ రైల్వేస్టేషన్‌గా అభివృద్ధి చేయాలని వినతి పత్రాన్ని అందచేశారు. కాకినాడ–పిఠాపురం మధ్య రైల్వే అనుసంధానం పెంచాలని కోరిన పవన్ కళ్యాణ్ దీనివల్ల పిఠాపురం నియోజకవర్గం కనెక్టివిటీ పెరుగుతుందని చెప్పారు. దీంతో పాటు రాష్ట్రానికి సంబంధించిన పలు ప్రాజెక్టుల గురించి కూడా చర్చించారు.సేతు బంధన్ పథకం కింద మంజూరు చేసిన రోడ్డు ఓవర్ బ్రిడ్జిని పీఎం గతిశక్తి పథకం పరిధిలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఇది 2030 జాతీయ రైల్ ప్రణాళికకు

అనుగుణంగా లెవల్ క్రాసింగులు తొలగించేందుకు, ట్రాఫిక్ నియంత్రణకు సహకరిస్తుందని తెలిపారు. పిఠాపురం ఆధ్యాత్మికంగా ముఖ్య పట్టణం అయినందున రైల్వే స్టేషన్ ను అమృత్ స్కీం కింద మోడల్ రైల్వే స్టేషన్ గా అభివృద్ధి చేయాలని కోరారు. అష్టాదశ శక్తిపీఠం, శ్రీ పాద శ్రీ వల్లభ స్వామి కొలువైన క్షేత్రం పిఠాపురంలో ఉన్నందున దర్శనం నిమిత్తం సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం మౌలిక వసతులు కల్పించాలని విన్నవించారు. వీటితోపాటు రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న పలు రైల్వే ప్రాజెక్టుల గురించి పవన్ కళ్యాణ్ చర్చించారు. అశ్విని వైష్ణవ్ గారు సానుకూలంగా స్పందించినందుకుపవన్ కళ్యాణ్ గారు కృతజ్ఞతలు తెలిపారు.

# మూడేళ్ల ముందు నుంచే అభ్యర్థులు

**కడప, జనవరి 29, పెన్ పవర్:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ నియోజకవర్గాలపై ఫోకస్ పెట్టారు. ముందుగా కడప జిల్లాలో పట్టు మళ్లీ పెంచుకునే ప్రయత్నంలో పడ్డారు. గత ఎన్నికల్లో కడప జిల్లాలో కేవలం మూడు నియోజకవర్గాల్లో మాత్రమే వైసీపీ గెలిచింది. మొత్తం పది నియోజకవర్గాలుండగా అందులో మూడింటిలోనే విజయం సాధించడం జగన్ పై ఉన్న వ్యతిరేకతకు కారణమయింది. అయితే కడప జిల్లాలో ఓటమికి అనేక కారణాలున్నాయి. వాటిని ఒక్కొక్కటిగా తొలగించుకునే ప్రయత్నం చేస్తున్నారు. మైదుకూరు నియోజకవర్గంలో ఈసారి కొత్త ట్రెండ్ కు తెరలేపుతున్నారు. మైదుకూరు నియోజకవర్గం అంటే తొలి నుంచి కాంగ్రెస్ తర్వాత వైసీపీకి బలం ఉన్న ప్రాంతం. అక్కడ ఓటు బ్యాంకు ఎక్కువగా యాంటీ టీడీపీ ఉన్నట్లు అనేక ఫలితాలు వెల్లడించాయి.అయితే 2024 ఎన్నికల ఫలితాలు మాత్రం వైసీపీని దెబ్బతీశాయి. ఇందులో మరొక కోణం కూడా ఉంది. అదే సామాజికవర్గం కోణం. మైదుకూరు నియోజకవర్గంలో మొదటి నుంచి రెడ్డి సామాజికవర్గం నేతలే ఎన్నికవుతూ వస్తున్నారు. కానీ 2024 ఎన్నికల్లో మాత్రం తొలిసారి యాదవ సామాజికవర్గానికి చెందిన టీడీపీ నేత పుట్టాసుధాకర్ యాదవ్ కు మైదుకూరు ప్రజలు అండగా నిలిచారు. 1955లో ఏర్పడిన ఈ నియోజకవర్గంలో ఇప్పటి వరకూ పదిహేను సార్లు ఎన్నికలు జరిగితే పధ్నాలుగు సార్లు రెడ్డి సామాజికవర్గం నేతలే ఎన్నికయ్యారు. అయితే మొన్నటి ఎన్నికల్లో రెడ్డి యేతర సామాజికవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయి రికార్డు బ్రేక్ చేశారు. బీసీల్లోనూ యాదవులు ఎక్కువగా ఉండటంతో అక్కడ గెలుపు సాధ్యమయిందిదీంతో వచ్చే ఎన్నికల్లోనూ జగన్ యాదవ సామాజికవర్గానికి చెందిన నేతకే టిక్కెట్ ఇచ్చే ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. కడప పార్లమెంటు నియోజకవర్గంలోని ఏడు శాసనసభ నియోజకవర్గాల్లో ఒక్క బీసీకి కూడా టిక్కెట్ ఇవ్వకపోడం ఓటమికి కారణంగా జగన్ గుర్తించారు. కడప పట్టణ నియోజకవర్గం మాత్రం ముస్లిం మైనారిటీలకు ఇస్తూ వస్తున్నారు. మిగిలిన ఆరు నియోజకవర్గాల్లో రెడ్డి సామాజికవర్గానికే కేటాయిస్తూ వస్తున్నారు. దీంతో ఈ సారి ఆ విధానాన్ని మార్చి మైదుకూరులో బీసీని పోటీ చేయించాలన్న ఉద్దేశ్యంతో జగన్ ఉన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న రమేష్ యాదవ్ ను ఈసారి మైదుకూరు నుంచి పోటీ చేయించాలన్న ఉద్దేశ్యంతో ఉన్నారని తెలిసింది. రమేష్ యాదవ్ సొంత గ్రామం కూడా అదే నియోజకవర్గం పరిధిలో ఉండటంతో ఈ సారి ముందుగానే అక్కడ అభ్యర్థిని జగన్ ఫిక్స్ చేశారని, రమేష్ యాదవ్ కు కూడా చెప్పడంతో ఆయన మైదుకూరు నియోజకవర్గంపై ఫోకస్ పెట్టారట.

# సిద్ధార్థలూథ్రాకు కాసులే.. కాసులు

**విజయవాడ, జనవరి 29, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యున్నత స్థాయి చట్టపరమైన పోరాటాల కోసం భారీగా ఖర్చు చేస్తోంది. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో ప్రభుత్వం తరపున వాదించిన సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రాకు తాజాగా రూ. 1,15,50,000 ఫీజుగా చెల్లిస్తూ హోం శాఖ రెండు వేర్వేరు జీవోలను విడుదల చేసింది. క్రైమ్ నెం. 21/2024 కు సంబంధించిన ఈ కేసులో నిందితులకు బెయిల్ రాకుండా అడ్డుకోవడంలో లూథ్రా కీలక పాత్ర పోషించారు.ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 104 ప్రకారం, సెప్టెంబర్ 2025లో ఐదు రోజుల పాటు (19, 22, 23, 24, 26 తేదీల్లో) హైకోర్టులో జరిగిన విచారణకు సిద్ధార్థ్ లూథ్రా హాజరయ్యారు. ఈ ఐదు రోజులకు గానూ ఆయనకు కోటి రూపాయల ప్రొఫెషనల్ ఫీజును ప్రభుత్వం ఖరారు చేసింది. ఇందులో విశేషమేమిటంటే, సెప్టెంబర్ 24న ఒక్క రోజు హాజరీకే ఆయనకు రూ. 40 లక్షలు చెల్లించారు. మిగిలిన నాలుగు రోజులకు రోజుకు రూ. 10 లక్షల చొప్పున ఫీజు లెక్కించారు. దీనికి అదనంగా 10 శాతం క్లర్కేజీ (రూ. 10 లక్షలు) కలిపి మొత్తం రూ. 1.10 కోట్లు మంజూరు చేశారు.మరోవైపు, నవంబర్ 18, 2025న జరిగిన ఒకే ఒక్క విచారణ కోసం ప్రభుత్వం మరో రూ. 5.50 లక్షలను (రూ. 5 లక్షల ఫీజు + రూ. 50 వేల క్లర్కేజీ) జీవో నెం. 103 ద్వారా విడుదల చేసింది.సిద్ధార్థ్ లూథ్రా వంటి టాప్ రేటెడ్ లాయర్లను రంగంలోకి దించారంటేనే ఈ కేసు ఎంత సీరియస్సో అర్థం చేసుకోవచ్చు. గత ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ వేదికగా వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని ప్రస్తుత ప్రభుత్వం ఆరోపిస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా మద్యం పాలసీని మార్చడం ద్వారా ప్రభుత్వ ఖజానాకు సుమారు రూ. 3,500 కోట్ల నుండి రూ. 5,000 కోట్ల వరకు నష్టం వాటిల్లిందని సీఐడీ అభియోగం మోపింది. కొన్ని ప్రత్యేక డిస్టిలరీలకే మేలు చేసేలా టెండర్లు కట్టబెట్టడం, ప్రముఖ బ్రాండ్లను రాష్ట్రం నుండి తప్పించి నాణ్యత లేని లోకల్ బ్రాండ్లను ప్రోత్సహించడం ద్వారా భారీగా ముడుపులు అందాయని కేసు నమోదైంది. ఈ కేసులో గత ప్రభుత్వంలోని కీలక నేతలు, కొందరు ఐఏఎస్ అధికారులు నిందితులుగా ఉండటంతో ఇది రాజకీయంగా పెను దుమారం రేపుతోంది.ఈ కేసు కేవలం ఒక అవినీతి కేసు మాత్రమే కాదు, రాజకీయంగా కూడా ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకం. మద్యం కుంభకోణం ద్వారా సామాన్య ప్రజల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా, రాష్ట్ర ఆదాయానికి పెద్ద ఎత్తున గండి పడిందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ కేసులో నిందితులు చాలా బలవంతులు కావడంతో, హైకోర్టులో వారికి బెయిల్ రాకుండా చూడటం, క్వాష్ పిటిషన్లను ఎదుర్కోవడానికి సిద్ధార్థ్ లూథ్రా వంటి నిపుణుల అవసరం ఏర్పడింది.సాధారణంగా ప్రభుత్వం నిర్దేశించిన ఫీజు పరిమితుల కంటే సిద్ధార్థ్ లూథ్రా ఫీజు ఎక్కువగా ఉన్నప్పటికీ, కేసు ప్రాముఖ్యత దృష్ట్యా నిబంధనలను సడలించి మరీ ఈ నిధులను మంజూరు చేసింది. సిద్ధార్థ్ లూథ్రా గతంలోనూ రాష్ట్రానికి సంబంధించిన అనేక హై-ప్రొఫైల్ కేసులను డీల్ చేసిన అనుభవం ఉండటంతో, ప్రభుత్వం ఆయనపైనే పూర్తి నమ్మకం ఉంచింది.ఈ ఫీజులను చెల్లించడానికి ప్రభుత్వం ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ నుండి ప్రత్యేక అనుమతులు తీసుకుంది.

# అనంతలో ఏరోస్పేస్ సెంటర్

**అనంతపురం, జనవరి 29, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో విమానాల తయారీ కేంద్రం ఏర్పాటు దిశగా అడుగులు పడుతున్నాయి. బ్రెజిల్‌కు చెందిన ఎంబ్రాయెర్ సంస్థ అదానీ ఏరోస్పేస్‌తో కలిసి ఇక్కడ తయారీ కేంద్రాన్ని నెలకొల్పేందుకు ఆసక్తి చూపుతోంది. అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో భారీ పారిశ్రామిక పార్కులు, భూసేకరణ ప్రక్రియలు వేగవంతమయ్యాయి. ఈ ప్రాజెక్టుల రాకతో రాష్ట్రానికి రూ. వేల కోట్ల పెట్టుబడులను, వేలాది ఉద్యోగాలను తెచ్చే అవకాశం ఉంది అంటున్నారు.. అదానీ ఏరోస్పేస్‌తో బ్రెజిల్‌కు చెందిన ఎంబ్రాయెర్ సంస్థ ఒప్పందం చేసుకుంది. ఎంబ్రాయెర్‌కు వ్యాపార, వాణిజ్య, సైనిక విమానాలు, విడిభాగాల తయారీలో మంచి పేరుంది. ఈ సంస్థ దేశంలో విమానాల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌తో పాటు గుజరాత్ రేసులో ఉన్నాయి. ఏపీ ప్రభుత్వం పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన భూములను అందించడానికి సంసిద్ధత వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ కొత్త పరిశ్రమ ద్వారా రాష్ట్రానికి వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తాయని అంచనా వేస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు సంబంధించి వచ్చే నెలలో ఈ ప్రాజెక్టుపై క్లారిటీ వస్తుందని చెబుతున్నారు. ఎంబ్రాయెర్ సంస్థ విమానాలు, విమానాల విడిభాగాల తయారీలో అంతర్జాతీయంగా గుర్తింపు పొందింది.ఏపీలో ఈ విమానాల తయారీ కేంద్రం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ వస్తే కనుక.. అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోందట. ఈ విమానాల తయారీ కేంద్రం కోసం అనంతపురం జిల్లాలో ఖాళీగా ఉన్న భూములను కేటాయించాలని ప్రతిపాదనలు వచ్చాయి. ఇప్పటికే ఈ ప్రాంతాన్ని విమానల తయారీ కేంద్రంగా మార్చాలని ప్లాన్ చేశారు. బెంగళూరుకు సమీపంలో ఉండటం ఈ ప్రాంతానికి ఒక పెద్ద ప్లస్ పాయింట్. సరళ ఏవియేషన్స్ సంస్థ ఎలక్ట్రికల్ వర్టికల్ టేకాఫ్‌కు ల్యాండింగ్ విమానాలను (రూ.1,300 కోట్ల పెట్టుబడితో 500 ఎకరాల్లో 6 సీటర్ల విమానాలు) తయారు చేయనుంది. వీటిని 'స్కై ఫ్యాక్టరీ'గా అభివృద్ధి చేయనున్నారు. ఈ ప్రాజెక్టుతో స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయి. 2029 నాటికి ఎయిర్ ట్యాక్సీలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్లాన్ చేశారు. అదానీ గ్రూప్, బ్రెజిలియన్ ఏరోనాటిక్స్ మేజర్ ఎంబ్రేర్ మంగళవారం వ్యూహాత్మక సహకారాన్ని ప్రకటించాయి. భారతదేశం ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పౌర విమానయాన మార్కెట్లలో ఒకటి. ఈ భాగస్వామ్యం చిన్న, మధ్య తరహా నగరాలకు ఎయిర్ కనెక్టివిటీని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మంగళవారం దేశ రాజధానిలోని పౌర విమానయాన మంత్రిత్వ శాఖలో జరిగిన ఒక కార్యక్రమంలో ఈ భాగస్వామ్యాన్ని ప్రకటించారు.

# జూన్ 26న భోగాపురం ఎయిర్ పోర్ట్ రెడీ

**విజయనగరం, జనవరి 29, పెన్ పవర్:**

ఏపీ ప్రజలకు గుడ్ న్యూస్. ఏపీలో ఇప్పటికే చాలా ఎయిర్‌పోర్టులు అందుబాటలో ఉన్నాయి. విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, కడప, కర్నూలు, రాజమండ్రి వంటి జిల్లాల్లో ఎయిర్‌పోర్టులు ప్రజలకు సేవలు అందిస్తున్నాయి. త్వరలో మరో కొత్త ఎయిర్‌పోర్ట్ ఏపీ ప్రజలకు అందుబాటులోకి రానుంది. దీని వల్ల ప్రధానంగా ఉత్తరాంధ్ర ప్రజలకు భారీ లబ్ధి చేకూరనుంది. ప్రయాణ సౌకర్యంతో పాటు ఎయిర్‌పోర్ట్ వల్ల రవాణా సౌకర్యాలు పెరగడం వల్ల కొత్త కంపెనీలు రానున్నాయి. దీంతో హోటళ్లు, లాజిస్టిక్ వ్యాపారం పెరిగి స్థానికులకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఇప్పటికే ఈ ఎయిర్‌పోర్ట్ పనులు పూర్తవ్వగా.. ఏప్రిల్‌లో ప్రారంభించనున్నారు. ఇప్పటికే ట్రయల్ రన్స్ పూర్తయ్యాయి.భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఎప్పుడు ప్రారంభం అవుతుందనే దానిపై కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు క్లారిటీ ఇచ్చారు. జూన్ 26న భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. జనవరి 1వ తేదీన ట్రయల్ రన్ కింద తొలి విమానం ల్యాండ్ అయినట్లు తెలిపారు. ఈ ట్రయల్ రన్‌లో భాగంగా ఢిల్లీ నుంచి ఇండిగో విమానం భోగాపురంకు చేరుకుంది. ఈ విమానంలో రామ్మోహన్ నాయుడితో పాటు ఎంపీలు, విమానయాన సంస్థ ఉన్నతాధికారులు ప్రయాణించారు. ఈ ఎయిర్‌పోర్ట్ పనులు దాదాపు అన్నీ పూర్తయ్యాయని, ప్రారంభించేందుకు పనులు వేగంగా జరుగుతున్నాయని తాజాగా రామ్మోహన్ నాయుడు అన్నారు. అటు భారత్‌లో విమానాల తయారీకి బ్రెజిల్ విమాన తయారీ సంస్థ ఎంబ్రాయర్ సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఏపీ, గుజరాత్‌లో తయారీ యూనిట్లను ఏర్పాటు చేయనుంది.



ఈ క్రమంలో భోగాపురంలో చేత యూనిట్‌ను ఎంబ్రాయ్ సంస్థ ఏర్పాటు చేసేలా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. భూమి కేటాయించడంతో పాటు మౌలిక సదుపాయాల కోసం వసతులు కల్పిస్తామని ప్రభుత్వం ఆఫర్ ఇచ్చిందిఎంబ్రాయర్ సంస్థ చిన్న, మధ్యస్థ, సైనిక, ట్రాన్స్‌పోర్ట్ విమానాలను తయారు చేయనుంది. దీంతో భోగాపురంలో మెయింటనెన్స్ రిపేర్ అండ్ ఓవర్ హాల్, ఏరోస్పేస్ కస్టర్లు ఏర్పాటు చేసేలా ఏపీ ప్రభుత్వం చర్చలు జరుపుతోంది. భోగాపురంలో ఇది ఏర్పాటు చేస్తే మరింత ప్రయోజనం జరగనుంది. భారత్‌లో ఎంబ్రాయర్ సంస్థ విమాన తయారీ యూనిట్లను ఏర్పాటు చేయనుండంపై రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. భారత్‌తో ఒప్పందం కుదుర్చుకోవడం శుభపరిణామమని తెలిపారు. భారత్ విమానయాన రంగంలో ఇదొక కీలక మైలురాయిగా

పేర్కొన్నారు.ఈ భూముల్లో విమానాల తయారీ ప్రాజెక్టును కూడా ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఈ పారిశ్రామిక పార్కుకు భూములు చాలా అనుకూలమైన ప్రదేశంలో ఉన్నాయి. ఇవి జాతీయ రహదారికి దగ్గరగా ఉన్నాయి.. అలాగే బెంగళూరు దేవనహళ్లి అంతర్జాతీయ విమానాశ్రయానికి కూడా సమీపంలోనే ఉన్నాయి. ఈ కారణాల వల్ల రవాణా సౌకర్యం చాలా బాగుంటుందని చెబుతున్నారు. మొత్తం మీద విమానాల తయారీ కేంద్రాలు కనుక ఏర్పాటు చేస్తే.. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలకు దశ తిరిగినట్లే.

# స్టార్ ప్లేయర్లకు బిగ్ షాక్.. మూడు ఫార్మాట్లకు ఒకే కెప్టెన్‌ను ప్రకటించిన క్రికెట్ ఆస్ట్రేలియా



**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ ఆస్ట్రేలియా మహిళా క్రికెట్ లో ఊహించని నిర్ణయం తీసుకొని ఆశ్చర్యపరిచింది. అనుభవం లేని ఒక యువ ప్లేయర్ కు ఏకంగా మూడు ఫార్మాట్లకు కెప్టెన్ గా ఎంపిక చేసింది. 28 ఏళ్ల బౌలింగ్ ఆల్ రౌండర్ సోఫీ మోలినెక్స్ ఆస్ట్రేలియా మహిళల జట్టుకు కొత్త ఆల్-ఫార్మాట్ కెప్టెన్‌గా వ్యవహరిస్తుందని ప్రకటించింది. అలిస్సా హీలీ స్థానంలో మోలినెక్స్ కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించనుంది. భారత మహిళల జట్టుతో జరగనున్న టీ20 సిరీస్ నుంచి మోలినెక్స్ కెప్టెన్సీ పగ్గాలు చేపట్టనుంది. తహ్లియా మెక్‌గ్రాత్, ఆల్ రౌండర్ ఆష్లీ గార్డ్నర్ లాంటి స్టార్ ప్లేయర్లు ఉన్నప్పటికీ మోలినెక్స్ సారధ్య బాధ్యతలు అప్పగించడం విశేషం.

ఫిబ్రవరి, మార్చి నెలలో భారత మహిళల జట్టు ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. ఈ టూర్ లో భాగంగా ఇరు జట్లు మూడు ఫార్మాట్ లు డతాయి. ఫిబ్రవరి 15 నుంచి 21 వరకు టీ20 సిరీస్.. ఫిబ్రవరి 24 నుంచి మార్చి 1 వరకు వన్డే సిరీస్ జరుగుతుంది. ఇరు జట్ల మధ్య ఏకైక టెస్ట్ మ్యాచ్ మార్చి 6న జరుగుతుంది. ఈ టూర్ లో మోలినెక్స్ కేవలం టీ20 జట్టుకు మాత్రమే కెప్టెన్సీ చేయనుంది. అలిస్సా హీలీ వన్డే, టెస్ట్ జట్టును నడిపిస్తుంది. హీలీ అంతర్జాతీయ క్రికెట్ లో ఇదే చివరి సిరీస్. ఈ సిరీస్ తర్వాత హీలీ నుంచి టెస్ట్, వన్డే, టీ20 పగ్గాలను మోలినెక్స్ చేపడుతుంది.

ఆస్ట్రేలియా మహిళల జట్టుకు కొత్త ఆల్-ఫార్మాట్ కెప్టెన్‌గా ప్రకటించిన తర్వాత సోఫీ మోలినెక్స్ సంతోషం వ్యక్తం చేశారు. "ఆస్ట్రేలియా కెప్టెన్‌గా ఎంపికవడం నిజంగా గౌరవం. నేను చాలా గర్వపడుతున్నాను. ముఖ్యంగా ఈ ఆస్ట్రేలియా మహిళా జట్టుపై జట్టుపై అలిస్సా ఎంతగానో ప్రభావం చూపించింది. మాకు చాలా పటిష్టమైన జట్టు ఉంది. జట్టులో ఎంతోమందికి నాయకత్వ లక్షణాలు ఉన్నాయి. కలిసి పని చేసి జట్టును ముందుకు తీసుకెళ్లడానికి ఎంతగానో ఎదురు చూస్తున్నాను".మోలినెక్స్ చెప్పుకొచ్చారు.

**ఆస్ట్రేలియా కెప్టెన్సీకి హీలీ గుడ్ బై:**

ఆస్ట్రేలియా తరపున అత్యుత్తమ మహిళా క్రికెటర్లలో ఒకరైన అలిస్సా హీలీ తన అంతర్జాతీయ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. బుధవారం (జనవరి 13) హీలీ తన రిటైర్మెంట్ విషయాన్ని అధికారికంగా వెల్లడించింది. మార్చిలో టీమిండియాతో జరగబోయే వన్డే

సిరీస్ తన కెరీర్ లో చివరిదని ఈ ఆస్ట్రేలియా కెప్టెన్ కెప్టెన్ తెలిపింది. ఈ టూర్ లో భాగంగా పెర్త్‌లో జరిగే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ తో పాటు ఒక టెస్ట్ మ్యాచ్ కు హీలీ చివరిసారిగా నాయకత్వం వహిస్తుంది. అయితే టీ20 సిరీస్ కు మాత్రం ఈ ఆసీస్ దిగ్గజం అందుబాటులో ఉండదు. ఎందుకంటే ఆమె 2026 ఉమెన్స్ టీ20 వరల్డ్ కప్ ఆడదు. కాబట్టి టీ20 సిరీస్ ఆడినా పెద్ద ప్రయోజనం ఉండదు.

# ఫుట్ వర్క్ లేకుండా వికెట్లు వదిలేసి నిలబడతావా.. శాంసన్ ఔటైన తీరుపై గవాస్కర్ విమర్శలు



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ సంజు శాంసన్ పేలవ ఫామ్ కొనసాగుతోంది. న్యూజిలాండ్ తో జరుగుతున్న టీ20 సిరీస్ లో భాగంగా ఇప్పటివరకు ఆడిన నాలుగు మ్యాచ్ ల్లో ఘోరంగా విఫలమయ్యాడు. ఈ సిరీస్‌లో తనకు ఇష్టమైన ఓపెనింగ్ ప్లేస్ అప్పగించినప్పటికీ శాంసన్ తాను ఆడిన తొలి 3 మ్యాచ్‌ల్లో 16 రన్స్ మాత్రమే చేసి నిరాశపరిచాడు. తిలక్ వర్మ గాయం కారణంగా ప్రతి మ్యాచ్ లో ఆడే అవకాశం వచ్చినా ఉపయోగిచుకోవడంలో విఫలమయ్యాడు. బుధవారం (జనవరి 28) కివీస్ తో జరిగిన నాలుగో టీ20లో 24 పరుగులు చేయి మరోసారి నిరాశపరిచాడు.

వైజాగ్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్ లో శాంసన్ ఆరంభంలో మంచిగా ఆడినప్పటికే తన ఇన్నింగ్స్ ను భారీ స్కోర్ గా మలచడంలో విఫలమయ్యాడు. 24 పరుగుల వద్ద కివీస్ కెప్టెన్ సాంట్నర్ బౌలింగ్ లో క్లీన్ బౌల్డయ్యాడు. శాంసన్ ఔటైన తీరుపై టీమిండియా దిగ్గజం సునీల్ గవాస్కర్ విమర్శల వర్షం కురిపించాడు. కామెంట్రీ చేస్తూ గవాస్కర్ ఇలా అన్నాడు.. " శాంసన్ కు అసలు ఫుట్ వర్క్ లేదు. వికెట్లు వదిలేసి అలా నిలబడ్డాడు. రూమ్ తీసుకొని ఆఫ్ సైడ్ ఆది ఉండాల్సింది. లెగ్ స్టంప్ కు దూరంగా జరిగి మూడు స్టంప్స్ వదిలేస్తే ఏ బౌలర్ అయినా బౌల్డ్ చేయకుండా ఎలా ఉంటాడు. శాంసన్ ఔటైన విధానం చిరాకు తెప్పిస్తుంది". అని శాంసన్ పై గవాస్కర్ ఫైరయ్యాడు.

**50 పరుగులతో టీమిండియా ఓటమి:**

న్యూజిలాండ్ తో జరిగిన నాలుగో టీ20లో టీమిండియా ఓడిపోయింది. బుధవారం (జనవరి 28) విశాఖపట్నం వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్ లో 50 పరుగుల తేడాతో మన జట్టుకు పరాజయం తప్పలేదు. 216 పరుగుల భారీ ఛేజింగ్ లో టీమిండియా విజయం కోసం దూబే (23 బంతుల్లో 65: 3 ఫోర్లు, 5 సిక్సర్లు) అసాధారణంగా పోరాడినా మిగిలిన వారు విఫలం కావడంతో ఓటమి తప్పలేదు. మరోవైపు న్యూజిలాండ్ బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో అద్భుతంగా రాణించి సిరీస్ లో తొలి విజయాన్ని తమ ఖాతాలో వేసుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 215 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో ఇండియా 18.4 ఓవర్లలో 165 పరుగులకు ఆలౌటైంది.

**వరల్డ్ కప్ లో ఓపెనర్ గా శాంసన్ కు చెక్:**

న్యూజిలాండ్ తో సిరీస్ ముందువరకు వరల్డ్ కప్ కు ఓపెనర్లు కన్ఫర్మ్ అయ్యారు. అభిషేక్ శర్మతో పాటు వికెట్ కీపర్ బ్యాటర్ సంజు శాంసన్ దిగడం ఖాయమనుకున్నారు. అయితే ప్రస్తుతం కివీస్ తో జరుగుతున్న టీ20 సిరీస్ చూస్తే శాంసన్ వరల్డ్ కప్ లో ఆడే అవకాశాలు కనిపించడం లేదు. శాంసన్ పేలవ ఫామ్ ఇందుకు కారణం. న్యూజిలాండ్ తో ఇప్పటివరకు జరిగిన నాలుగు టీ20 మ్యాచ్ ల్లో శాంసన్ ఘోరంగా విఫలమయ్యాడు. నాలుగు మ్యాచ్ ల్లో కలిపి 40 పరుగులే చేసి పూర్తిగా నిరాశపరిచాడు.మరోవైపు ఇషాన్ కిషాన్ మాత్రం తనకు వచ్చిన అవకాశాన్ని వినియోగించుకున్నాడు. తొలి టీ20లో 8 పరుగులే చేసి విఫలమైనా రెండో టీ20 లో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. 32 బాల్స్‌లోనే 11 ఫోర్లు, 4 సిక్స్‌లతో 76 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు. ఆదివారం (జనవరి 25) జరిగిన మూడో టీ20లోనూ 12 బంతుల్లోనే 28 పరుగులు చేయి జట్టుకు మెరుపు ఆరంభం ఇచ్చాడు. కిషాన్ దూకుడు చూస్తుంటే వరల్డ్ కప్ ప్లేయింగ్ 11లో స్థానం దక్కించుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. తిలక్ వర్మ జట్టులోకి వస్తే కిషన్ లేదా శాంసన్ లలో ఒకరు తప్పుకోవాలి. దీని ప్రకారం ఫామ్ లో ఉన్న కిషాన్ ను అభిషేక్ శర్మతో ఓపెనింగ్ కు పంపొచ్చు.

# అభిషేక్, హెడ్, బట్లర్ కాదు.. అతడే వరల్డ్ కప్ టాప్ స్కోరర్: స్టెయిన్ జోస్యం

**హైదరాబాద్ పెన్ పవర్:** 2026 టీ20 వరల్డ్ కప్ ను భారత్, శ్రీలంకలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. 2026 ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది. టోర్నమెంట్ లో భాగంగా తొలి మ్యాచ్ ఫిబ్రవరి 7న పాకిస్తాన్- నెదర్లాండ్ మధ్య జరగుతుంది. వరల్డ్ కప్ కు 10 రోజుల సమయం మాత్రమే ఉండడంతో ఫ్యాన్స్ ఈ మెగా టోర్నీ కోసం ఆతృత్తగా ఎదురు చూస్తున్నారు. సొంతగడ్డపై జరగనుండడంతో టీమిండియా ఈ టోర్నీలో టైటిల్ ఫేవరేట్ గా బరిలోకి దిగుతుంది. టోర్నీకి ముందు సౌతాఫ్రికా దిగ్గజ క్రికెటర్ డేల్ స్టెయిన్ 2026 టీ20 వరల్డ్ కప్ లో అత్యధిక పరుగులు ఎవరు చేస్తారో అంచనా వేశాడు. 2026 ఎడిషన్‌లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడిని అంచనా వేయమని ఒక యూజర్ స్టెయిన్‌ను అడిగినప్పుడు.. తన దేశానికే క్వింటన్ డి కాక్ పేరు చెప్పుకొచ్చాడు. 2025 అక్టోబర్ లో రిటైర్మెంట్ నిర్ణయం వెనక్కి తీసుకొని అంతర్జాతీయ క్రికెట్ లోకి అడుగుపెట్టిన డికాక్ అద్భుతంగా రాణించాడు. గత ఏడాది చివర్లో ఇండియాతో జరిగిన టీ20 సిరీస్ లో దుమ్ములేపాడు. చండీఘర్ వేదికగా జరిగిన రెండో టీ20లో కేవలం 46 బంతుల్లో 90 పరుగులు చేసి తన మార్క్ చూపించాడు. ఇదే సిరీస్ లో చివరి మ్యాచ్ లో 35 బంతుల్లో 65 పరుగులు చేశాడు. ఇదే సూపర్ ఫామ్ ను డికాక్ సౌతాఫ్రికా టీ20 లీగ్ లో చూపించాడు. 12 మ్యాచ్ ల్లో 390 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచాడు.

**తొలిసారి 20 జట్లతో టీ20 వరల్డ్ కప్:**

క్రికెట్ ప్రపంచంలో అత్యంత రసవత్తరంగా, ఫ్యాన్స్ థ్రిల్లింగ్ గా ఫీలయ్యే ఇండియా-పాక్ జట్ల మధ్య మ్యాచ్ ఫిబ్రవరి 15న కొలంబోలో జరగనుంది. ఇండియా, పాకిస్తాన్ , అమెరికా(ఖూూా), నమీబియా, నెదర్లాండ్స్ ఒకే గ్రూపులో ఉన్నాయి. ఈసారి ఈ మెగా టోర్నీలో 20 జట్లు తలపడనున్నాయి. భారత్, శ్రీలంక, స్కాట్లాండ్, అఫ్గానిస్థాన్, యూఏఈ, ఒమన్, వెస్టిండీస్, అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, నమీబియా, జింబాబ్వే, ఐర్లాండ్, ఇంగ్లాండ్, నెదర్లాండ్స్, ఇటలీ, నేపాల్, పాకిస్థాన్ జట్లు టోర్నమెంట్ లో భాగం కానున్నాయి.

భారత్‌లో జరిగే మ్యాచ్ లు 5 స్టేడియాల్లో జరుగుతాయి. అహ్మదాబాద్, ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై, ముంబయి స్టేడియాలు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఇక శ్రీలంక లో 3 వేదికల్లో నిర్వహించనున్నారు. ప్రారంభ, ఫైనల్ మ్యాచ్‌లు అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో నిర్వహించనున్నారు.

# డార్లింగ్ ని చూసి కింగ్ భయపడుతున్నాడా?



త్రిప్తి డిమ్రీ యొక్క టైమ్‌లెస్ వైట్ మ్యాజిక్



పాన్ ఇండియాలో ఒకేసారి ఇద్దరు అగ్ర హీరోల సినిమాలు రిలీజ్ అయిన సన్నివేశం ఎలా ఉంటుందో చెప్పాల్సిన పనిలేదు. బాక్సాఫీస్ వద్ద నువ్వా? నేనా? అన్నట్లు తపలడాల్సి ఉంటుంది. ఏ సినిమాకు బ్లాక్ బస్టర్ టాక్ వస్తే ఆ సినిమాదే అప్పర్ హ్యాండ్. యావరేజ్ టాక్ వచ్చినా సినిమా సక్సస్ ఫుల్ చిత్రం ముందు నిలబడటం కష్టం. ఇలాంటి సన్నివేశాన్ని షారుక్ ఖాన్ ఓసారి చూసారు. ఓ ఏడాది షారుక్ ఖాన్ నటించిన -డంకీ-, ప్రభాస్ నటించిన -సలార్- చిత్రాలు ఒకేసారి రిలీజ్ అయ్యాయి. అప్పటికే షారుక్ ఖాన్ -పఠాన్-, -జవాన్- విజయాలతో మంచి ఫాంలో ఉన్నాడు.ఆ రెండు సినిమాలు 2000 కోట్లకు పైగా వసూళ్లను సాధించాయి. దీంతో రెట్టించిన నమ్మకంతో -డంకీ- చిత్రాన్ని 2023 డిసెంబర్ 21 న రిలీజ్ చేసాడు. ఆ మరుసటి రోజేనే ప్రభాస్ నటించిన -సలార్ సీజ్ ఫైర్- రిలీజ్ అయింది. అప్పటికే రెండు సినిమాల మధ్య టఫ్ ఫైట్ తప్పదని నెట్టింట మీడియా కథనాలు వెడెక్కించాయి. కానీ నిరిలీజ్ అనంతరం ప్రభాస్ వేగాన్ని షారుక్ ఖాన్ తట్టుకోలేకపోయాడు. -డంకీ- యావరేజ్ టాక్ రాగా, -సలార్- బ్లాక్ బస్టర్ టాక్ రావడంతో తేలిపోయింది. -డంకీ- 400 కోట్ల వసూళ్లను సాధించగా సలార్ 800 కోట్ల వసూళ్లతో టాప్ లో నిలిచింది.అదే -సలార్- రిలీజ్ లేని సమయంలో -డంకీ- రిలీజ్ అయి ఉంటే మంచి వసూళ్లను సాధించేదని ట్రేడ్ పండితులు అంచనా వేసారు. నార్త్ మార్కెట్ లోనే -డంకీ-పై ఆ రకంగా పంచ్ పడింది. ఈ నేపథ్యంలో తాజాగా 2027లోనూ ప్రభాస్-షారుక్ ఖాన్ తలపడే సన్నివేశం ఎదురైంది. ప్రభాస్ నటిస్తోన్న -స్పిరిట్- మార్చిలో రిలీజ్ డేట్ ను లాక్ చేసుకుంది. సరిగ్గా అదే సమయంలో షారుక్ ఖాన్ నటిస్తోన్న -కింగ్- చిత్రాన్ని కూడా రిలీజ్ చేయాలనుకున్నారు. కానీ గత అనుభవం దృష్ట్యా కింగ్ చిత్రాన్ని ప్రీ పోన్ చేస్తున్నారు.ప్రభాస్ తో పోటీ పడటం కంటే ఇదే ఏడాది డిసెంబర్ లో క్రిస్మస్ కు రిలీజ్ చేయాలని ప్లాన్ చేసుకుంటున్నారు. హాలీవుడ్ మూవీ -అవెంజర్స్ తో పోటీ పడటానికైనా షారుఖ్ సిద్ధపడ్డారు కానీ, ప్రభాస్ - సందీప్ వంగా మాస్ సునామీకి అడ్డంగా నిలబడకూడదని ఈ నిర్ణయం తీసుకున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. మరి క్రిస్మస్ రేసులో షారుఖ్ గెలుస్తాడా? లేదా? అన్నది చూడాలి. అయితే డిసెంబర్ నెల మాత్రం షారుక్ ఖాన్ కి బాగా కలిసొచ్చిన మాసం. సక్సెస్ సెంటిమెంట్ ను రిపీట్ చేస్తాడని అభిమానులు నమ్మకంగా ఉన్నారు. ఇదే సినిమాతో షారుక్ ఖాన్ తనయ సుహాన్ ఖాన్ కూడా లాంచ్ అవుతోన్న సంగతి తెలిసిందే.



ప్రియాంక జవాల్కర్ టాలెంట్, ఆకర్షణ

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Nagendla venkateswarlu, Door no:7-1-107, station road, Narasaraopet, Palnadu District Andhrapradesh- 522601 Editor : GANTYADA APPARAO Mobile : 9059465965, RNI : APTEL/25/A2292, editorpenpower@gmail.com